# సూర్య

17 వ వసంతంలోకి

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

మంగళవారం 28 నవంబర్ 2023 | పేజీలు : 15


# బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం

-కాంగ్రెస్ పాలనలో కరెంట్, నీటి కష్టాలు

-రైతుబంధును అడ్డుకున్నది కాంగ్రెసోళ్లు

-ఒకే విడతలో దళితులందరికి దళితబంధు ఇస్తాం

-111జీవో ఎత్తివేశాం -భూమాత కాదు....భూమేత -మీ ఎమ్మెల్యే నాకే ఆర్డర్ వేస్తారు -చీమకు, దోమకు హానీ చేయని యాదయ్య -ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



2 లో

# షాద్‌నగర్‌లో మెడికల్ కళాశాలను నిర్మిస్తాం

- కాంగ్రెస్, బీజేపీ నేతల మాయదారి మాటలు నమ్మి ఆగమవ్వద్దు
- ప్రజల పక్షాన నిలిచే అంజయ్యకు ఓటు వేయాలి
- మొదటి మంత్రివర్గ సమావేశంలోనే అసైన్డ్ భూములకు పట్టాలు
- షాద్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్




షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : బీఆర్ఎస్ పుట్టిందే ప్రజల హక్కు.. రాష్ట్రం కోసమని, ఎన్నికల ముందుకు వచ్చే కాంగ్రెస్, బీజేపీ నేతలను నమ్మి మోసపోవద్దని తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌మాట్లాడుతూ..

మిగతా 2లో



## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో

# దోపిడి తప్ప మరేం లేదు

- ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు
- కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుంది
- కోస్గిలో విజయభేరి సభలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ







కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 27): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దోపిడి తప్ప మరేం లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ధ్వజమెత్తారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ కొడంగల్ అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విజయభేరి సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా జైబోలో తెలంగాణ అంటూ ఆమె ప్రసంగం ప్రారంభంతో మాట్లాడారు.

మిగతా 3లో

## కౌంట్ డౌన్ షురూ !

- మొదలైన ఓట్ల బేర'సారా'లు....
- కోటి వరాలైనా ఇస్తూ...
- గంపగుత్తగా ఓట్లకు అభ్యర్థుల గాలం
- ఓటర్ల మనసు దోచేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు
- ఖర్చు ఎంతయినా సరే... ఓట్లు పడాల్సిందే...!
- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నేతల ఫీట్లు
- పసందైన విందులతో జోరందుకున్న ప్రచారం
- అడిగిన బ్రాండ్ మందు.. కోరిన వంటతో దావత్‌లు
- రహస్య స్థావరాల్లో మద్యం నిల్వలు రెడీ

5 లో



# ఆశ బారెడు అవకాశం జానెడు....

- చేవెళ్ల బిజెపి అభ్యర్థి పరిస్థితి ఇది
- ఏ పార్టీ కోసం పనిచేసే తవ్వం అతనిది కాదు
- పదవుల కోసం పార్టీ మారే నాయకుడు కేఎస్ రత్నం
- అభ్యర్థి ప్రవర్తనతో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని శ్రేణుల...ఆందోళన
- ఈ ఎన్నికలతో కేఎస్ రత్నం రాజకీయ జీవితం ముగిసినట్టేనా ?




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా చైర్మన్ గాను టిడిపి పాలనలో ఎమ్మెల్యే గాను పదవులు అనుభవించిన కేఎస్ రత్నం కు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అతని రాజకీయ జీవితం అంతా బాగాలేదని చెప్పాలి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ తరఫున 2014 సంవత్సరంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా చేవెళ్ల నియోజకవర్గం నుండి పోటీ చేసిన ఆయన ఓటమిని చవిచూశారు అప్పటినుండి పార్టీలోనే ఉంటూ మరో అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు 2014లో కాంగ్రెస్ పార్టీలో గెలిచి నియోజకవర్గ అభివృద్ధి పేరుతో కాలే యాదయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరారు అప్పటినుండి కే ఎస్ రత్నం పరిస్థితి గుడి బయటపెట్టిన దీపంలా మారింది 2018 వ సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ తనకే అవకాశం ఇస్తుందని తాను ఎమ్మెల్యేగా టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తానని ప్రగల్ బాలు పలికిన ఆయనకు గులాబీ బాస్ మొండి చేయి చూపించారు

మిగతా 2లో

# మల్లారెడ్డిపై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలి

- ఎస్వీఎం హొటల్ నుండి పరారవుతూ పట్టుబడిన పోలీసు అధికారి
- పోలీసు అధికారి వాహనంలో భారీ మొత్తంలో నగదు
- స్వాధీనపరుచుకున్న ఎన్నికల అధికారులు
- మల్లారెడ్డి కాలేజ్ సిబ్బంది డబ్బుల పంపిణీ
- మత గ్రంథంపై ప్రమాణాలు
- పీర్జాదిగూడలో బీఆర్ఎస్ దుశ్చర్య
- ఓటమి భయంతోనే బిఆర్ఎస్ ప్రలోభాలు
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నేతల ఆరోపణలు



పోలీసు అధికారి వాహనంలో దొరికిన నగదు

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 27):

**ఇదంతా సొంత పార్టీ నేతల పనేనా...?**

పీర్జాదిగూడ,బోడుప్పల్ జంట కార్పొరేషన్లలో తరచూ పట్టుబడుతున్న బిఆర్ఎస్ నగదుపై సొంత పార్టీ నేతల పనేనని పలు అనుమానాలకు బలాన్ని చేకూరుస్తుంది. మంత్రి మల్లారెడ్డి స్థానిక నాయకులపై నమ్మకంలేక పూర్తిగా కుటుంబ సభ్యులను నమ్ముకోవటంతో స్థానిక నేతలు గుర్రుగా ఉన్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సొంత కాలేజీ సిబ్బంది, విద్యార్థులతో కలిసి తన పని చక్క బెట్టుకుంటున్నారు మల్లారెడ్డి. ఈ విషయం మింగుడు పడని స్థానిక నేతలే మీడియాకు,ఎన్నికల అధికారులకు లీకులు ఇస్తూ... మల్లారెడ్డినీ ఇబ్బందులకు గురిచేస్తున్నరని గుసగుసలు వినిపిస్తున్నాయి. మల్లారెడ్డి గెలుపు ఓటములకు ప్రధాన కారణం కుటుంబ సభ్యులు,సొంత పార్టీ నేతలే కారణం కానున్నారా అనేది వేచి చూడాలి.

మిగతా 3లో

## ఆశ బారెడు అవకాశం జానేడు....



**మొదటిపేజీ తరువాయి...** స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య నియోజకవర్గ ప్రజలకు పార్టీ నాయకులకు నమ్మిన బంటుల ఉండడంతో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ కాలే యాదయ్యకే దక్కింది టిఆర్ఎస్ పార్టీలో టికెట్ రాకపోవడంతో నిరాశకు గురైన కె ఎస్ రత్నం అప్పటికప్పుడు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేశారు 2018లో టిఆర్ఎస్ పార్టీ పై ప్రజలకున్న నమ్మకంతో మళ్లీ గెలువు కాలే యాదయ్యనే వరించింది రెండు పర్యాయాలు ఓటమిని చవిచూసినా కె ఎస్ రత్నం మానసికంగా ఆందోళన చెంది నా ఓటమికి కాంగ్రెస్ పార్టీ నాయకులే కారణమంటూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లి ఎంపీ ఎన్నికల ముందు తిరిగి టిఆర్ఎస్ పార్టీలో చేరారు అప్పటినుండి టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటున్నారు కానీ స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కె ఎస్ రత్నంకు పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేటట్టుగా ఇద్దరి మధ్యన వర్గ పోరు ఒక దశలో తారాస్థాయికి చేరింది 2023 ఎన్నికల్లో తనకే ఎమ్మెల్యే టికెట్ దక్కుతుందని ఆశించిన కేఎస్ రత్నం కు గులాబీ బాస్ మళ్లీ మొండి చేయి చూపించారు మళ్లీ నిరాశకు గురైన కేఎస్రత్నం కాంగ్రెస్ పార్టీలో మళ్లీ అవకాశం దక్కితుందేమోనని ఢిల్లీ పెద్దలతో రాయభేరాలు నడిపించారని నియోజకవర్గంలో గుసగుసలు వినిపించాయి కె ఎస్ రత్నం ఏ పార్టీలో స్థిరంగా ఉండని పార్టీ కోసం పని చేసే మమ్మల్ని వదిలేసి అవకాశవాద రాజకీయాలు చేస్తు కాంగ్రెస్ ప్రతిష్టను దెబ్బతీసిన కె ఎస్ రత్నంకు కాంగ్రెస్ పార్టీలో ఎలా ఎమ్మెల్యే టికెట్ ఇస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులే విమర్శించారు ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేయకుంటే రాజకీయ జీవితం పూర్తిగా అంతరిస్తుందేమోనన్నా భయంతో దిక్కుతోచని స్థితిలో బిజెపి పార్టీలో చేరి అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్నారు కానీ ఆయన ఓడిపోతానని భయం ఆయనను వెంటాడుతుంది దాంతో బీజేపీ పార్టీ నాయకులను గాని కార్యకర్తలను గాని ఆయన నమ్మడం లేదని బిజెపి నాయకులు, కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ఇతని ప్రవర్తన వల్ల బిజెపి పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందేమోనని ఆ అందువలన వ్యక్తం చేస్తున్నారు బిజెపి నాయకులు దేశం కోసం ధర్మం కోసం పార్టీ ప్రతిష్ట కోసం పని చేస్తామని అంటుంటే ఎస్ రత్నం మాత్రం నేను గెలవకున్నా పరవాలేదు కాలే యాదయ్య ఓడిపోవాలని తానే ప్రచారం చేసుకుంటున్నాడని బిజెపి శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి నియోజకవర్గంలో ఏ మండలానికి వెళ్లిన ఏ గ్రామానికి వెళ్లిన మీరు పదేపదే పార్టీలో మారుతారని మీపై నమ్మకం లేదని మీకు ఓటు వేస్తే ఓటు వేసినందుకు మేమే బాధపడాల్సి వస్తుందని కొందరు ఓటరు ముఖమిందే చెబుతున్నారని కొందరు అంటున్నారు ఏది ఏమైనా ఈ ఎన్నికలు కేసు రత్నముకు చివరి ఎన్నికలు కావచ్చు ఆయన రాజకీయ జీవితం ఈ ఎన్నికలతో గీసినట్టే అని కొందరు అనుకుంటున్నారు వేచి చూడాలి మరి

# షాద్‌నగర్‌లో మెడికల్ కళాశాలను నిర్మిస్తాం



**మొదటిపేజీ తరువాయి...** ఉన్న తెలంగాణను అస్సలు ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. 58ఏళ్ల కాంగ్రెస్‌పాలనలో కరెంటులేక, త్రాగునీరులేక హరిగోస పడ్డామని, వలసల బ్రతుకుల మధ్య జీవితాలను గడిపిన మనం ఇప్పుడిప్పుడే స్థిర పడుతున్నామన్నారు. కుదురుకునే సమయంలో ఓటును ఇతరులకు వేసి ఆగం కావద్దన్నారు. 1969ఉద్యమంలో 400మందిని కాల్చి చంపిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నారు. 2001లో గులాబీ జెండాను ఎత్తి ఉద్యమానికి శ్రీకారం చుట్టానని, 2004లో తెలంగాణను ఏర్పాటు చేస్తామంటే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నామని, అనంతరం ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం రాజశేఖర్‌రెడ్డి చేయడంతో బయటకు వచ్చి 2009లో చంద్రబాబుతో కలిసి నడిచానన్నారు. అందరు అదును చూసి దెబ్బతీస్తుంటే ఇక కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో చావునోట్లో తలపెట్టి పోరాడానన్నారు. తన ఉద్యమ పంథాకు తలొగ్గిన కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెబుతున్నారని, ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీఆర్ పార్టీ పెట్టి రూ. 2కే కిలో బియ్యం ఇయ్యాల్సిన పని ఏముందన్నారు. కాంగ్రెస్ హాయంలో గొడలు, అక్రమాలు, అవినీతి మాత్రమే జరిగిందని, మరోమారు ఇందిరమ్మ రాజ్యం వస్తే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన, 58ఏళ్ల కాంగ్రెస్‌పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ఎన్నికలకు మరో రెండు రోజునల వ్యవధి ఉందని, ఏమాత్రం కంగారు పడకుండా గ్రామాల్లో పెద్ద మనుషులతో చర్చలు జరిపి ఓటు వేయాలన్నారు. గతంలో వికలాంగులు, వృద్ధులను పట్టించుకున్న పాపాన పోలేదని, నెలకు ఒక్కసారి రూ. 200 పింఛన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రూ. 2వేల పింఛన్ అందజేసి వృద్ధులు, వికలాంగులకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ప్రస్తుతం ఆసరా పింఛన్‌ను దశలవారిగా రూ. 5వేలకు పెంచుతామన్నారు. కంటి వెలుగు ద్వారా 3కోట్ల మందికి పరీక్షలు చేయించి 80లక్షల మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశామన్నారు. అమ్మ ఒడి ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పుట్టిన బిడ్డకు అండగా నిలుస్తున్నామన్నారు. పుట్టిన బిడ్డ మొదలుకొని చదువు, వివాహం, తిరిగి ఆమెకు పుట్టబోయే బిడ్డ వరకు అన్ని రకాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతాంగాన్ని కాపాడుకోవాలన్న ఉద్దేశ్యంతో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించామన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 220చెరువులను బాగు చేయించుకున్నామన్నారు. రైతు బీమా ద్వారా ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందితే రూ. 5లక్షలు వారం రోజుల్లో అతని కుటుంబానికి అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నా రైతులు పండించిన ధాన్యాన్ని 7500 ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నామన్నారు. రేవంత్‌రెడ్డి 3గంటల కరె ంటు చాలు అంటున్నాడని, నిరంతరాయంగా 24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా? 3గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్‌కావాలా? అన్న విషయమై ప్రజలు ఆలోచించాలన్నారు. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, రైతులకు రైతుబంధు ద్వారా ఎకరాకు రూ. 16వేలు ఇస్తామన్నారు. రైతుబంధు కావాలంటే అంజయ్యను గెలిపించాలన్నారు. ధరణిని మూడేళ్లు కష్టపడి తీసుకువచ్చానని, ధరణికి భూమి ఎవరిపేరున ఉంటదో వారే రాజు అన్నారు. భూమిని మార్చే అధికారం సీఎంకు కూడా లేదని, తన భూమిని రైతే వేలు పెట్టి మార్చుకునే హక్కు కల్పించామన్నారు. ధరణి తొలగించి భూమాత పెడతామని చెబుతున్నారని చెబుతున్నారని, భూమాత కాదు అది భూ మేత అన్నారు. రైతులకు డబ్బులు ఇవ్వమని, కౌలు రైతులకు ఇస్తామని చెబుతున్నాడని, దళారులు లేకుండా డబ్బులు వస్తున్న ధరణి పోతే రైతుబంధు రాదన్నారు. అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దళితబంధు క్రమంగా అందరికి ఇస్తామని, బీఆర్ఎస్ వస్తే అసైన్డ్ భూములు లాక్కుటుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గెలిచిన వెంటనే మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతుబంధు రాకుండా కాంగ్రెస్‌పార్టీ ఫిర్యాదు చేసిందని, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు కూడా రైతుబంధు తీసుకుంటున్నారని, ఇప్పుడు మీకు సిగ్గుంటే మీ అధిష్ఠానాన్ని ప్రశ్నించాలన్నారు. వజ్రం వంటివాడు అంజయ్య..అంజయ్యయాదవ్ వంటి వారు అరుదుగా ఉంటారని, అందరి మనిషిగా మన్ననలు పొందుతున్న అంజయ్యను తాను నిశితంగా ఉద్యమ సమయం నుంచి గమనిస్తున్నానన్నారు. మొదటగా మెట్రో రైలు శంషాబాద్ వరకు అనుకున్నానని, అంజయ్య తన వద్దకు వచ్చి షాద్‌నగర్ వరకు మెట్రోరైలు వేయాలని పట్టుపబట్టాడన్నారు. మెట్రోరైలు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఎత్తైన ప్రాంతం షాద్‌నగర్ అని, ఇక్కడ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మిస్తే కింది ప్రాంతాలకు నీరు సులువుగా చేరుతుందని తాను గుర్తించానన్నారు. ఇక్కడ ప్రాజెక్టు నిర్మించే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. నియోజకవర్గం ప్రగతికోసం ప్రతిక్షణం ఆలోచించే వ్యక్తి చీమకు కూడా హానీ చేయని వ్యక్తిని ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు.

# బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం

**మొదటిపేజీ తరువాయి...**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చేవెళ్లలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రజల హక్కులు, తెలంగాణ రాష్ట్రం సాధించి తెలంగాణను కాపాడానికే బీఆర్ఎస్ పుట్టిందన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ అని, 1969లో తెలంగాణ కోసం ఉద్యమిస్తే 400మందిని కాల్చి చంపారని, మళ్లీ టీఆర్ఎస్ తెలంగాణ కోసం పోరాటం చేస్తే 2004లో పొత్తుకు వస్తే తెలంగాణ ఇస్తామని వాగ్దానం చేశారు. నమ్మి కలిస్తే లాభం జరిగి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం వచ్చింది. 2005లో తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసి టీఆర్ఎస్ పార్టీని చీల్చేందుకు కుట్రలు చేశారని మండిపడ్డారు. 14 ఏళ్లు తెలంగాణ కోసం పోరాడాల్సి వచ్చిందన్నారు. చివరికి కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అమరణ నిరహార దీక్షచేస్తే మీరందరూ ఉద్యమం ఉప్పెనలాగా ఎగిస్తే తెలంగాణ ప్రకటన చేసి మాట నిలబెట్టుకోలేదని, ఏడాదిన్నర తర్వాత సకల జనుల సమ్మె, విద్యార్థులు, ప్రజలు, ఉద్యోగాలు రోడ్లపై కోట్లాడితే 33పార్టీలు అండదండలుగా నిలుస్తే దిగొచ్చి తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మంచినీళ్లు, కరెంట్, సాగునీరు లేక దుర్భరమైన పరిస్థితులు ఉండేవని, కరెంట్‌తో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. తెలంగాణ వస్తే రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు పడిపోయి నష్టపోయి ఇక్కడి ప్రజలు ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతారని ప్రచారం చేశారని,తెలంగాణ వచ్చాక భూముల ధరలు పెరిగి ఏ విధంగా లాభపడ్డమో ఆలోచించాలని సూచించారు. ఎన్నికలు రాగానే అబద్దాలు, పిచ్చి మాటలు చెప్పుతారని వారి మాటలు నమ్మి ఓటేస్తే నష్టపోతారని వివరించారు. కాంగ్రెసోళ్లకు పిచ్చి పట్టిందని ఒక విడత రైతుబంధుతోనే ఓట్లు వస్తాయని ఈసీకి ఫిర్యాదు చేశారని, ఆరెళ్లుగా రైతుబంధు ఇస్తున్నామని చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. రైతుబంధు యథావిధిగా ఇస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 50ఏళ్ల కాంగ్రెస్ పాలన చరిత్ర చూడాలన్నారు. అప్పుడెలా ఉండే తెలంగాణ ఇప్పుడేలా ఉంది తెలంగాణ చూడాలన్నారు.

111జీవో ఎత్తివేశాం....ఈ ప్రాంతాన్ని గత ప్రభుత్వాలు పాలించిన 111జీవో ఎత్తివేసే ప్రయత్నం చేయలేదని, గత ఎన్నికల్లో ఈ ప్రాంతానికి ఇచ్చిన మాట ప్రకారం 111జీవో ఎత్తివేశామన్నారు. హైదరాబాద్ నగరానికి అంటుకుని ఉండడంతో నగరానికి ఇబ్బంది కాకుండా మాస్టర్ ప్లాన్ తయారు అవుతుందని, నెల పదిహేను రోజుల్లోనే క్లియర్ అవుతుందని ఎవరికి అనుమానం వద్దని తెలిపారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ ప్రాంతానికి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నీళ్లు రావాల్సి ఉండేదని, ప్రాజెక్టును కాంగ్రెస్ వాళ్లు పదేళ్లు అపితే తాను స్వయంగా వెళ్లి క్లియర్ చేశానని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి మొదటగా చేవెళ్ల ప్రాంతానికే నీళ్లు తెస్తామని చెప్పారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు తాగు,సాగునీరు వస్తాయన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి మీ కళ్ల ముందే ఉందని, అభ్యర్థుల గురించి ఆలోచించి పార్టీలు, పార్టీల చరిత్ర చూడాలని, ప్రజల నడవడిక ఎవరి చేతుల్లో సురక్షిత పాలన ఉంటుందో తెలుసుకుని ఓటు వేయాలన్నారు. రైతుబంధు,24గంటల కరెంట్ ఉండాలంటే కాలె యాదయ్యకు ఓటేసి గెలిపించాలన్నారు. రేవంత్‌రెడ్డి రైతులకు 3గంటలే కరెంట్ అంటున్నారని, 10హెచ్‌పీ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్, బోరు మోటర్లు కాలిపోతాయన్నారు. భూమాత కాదు....భూమేత.....ధరణి తీసి బంగాళఖాతంలో కలిపి భూమాతను తెస్తామంటున్న కాంగ్రెసోల్లాకు సిగ్గుండాలని మండిపడ్డారు. అది భూమాత కాదని భూమేత విమర్శించారు. ధరణితో రైతుల భూములు క్షేమంగా ఉన్నాయని, మీ బొటన వేలు పెడితే తప్ప మీ భూమిని మార్చలేమన్నారు. కాంగ్రెసోళ్లు పాత పద్దతిని తెచ్చి పట్వారీలు, కౌలు రైతులతో కార్యాలయాల చుట్టు తిరాగాల్సి వస్తుందని, 30వేలు ఇస్తే సంతకాలు పెట్టే పరిస్థితి వస్తుందన్నారు. ధరణితో రైతుబంధు డబ్బులు బ్యాంకులకు వెళ్లకుండా సెల్‌ఫోన్‌లోనే చూసుకోవచ్చన్నారు. మీ అందరికి ఏం చేయాలో తనకు తెలుసని చెప్పారు.

మీ ఎమ్మెల్యే నాకే ఆర్డర్ వేస్తారు....రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలకు నేను అర్డర్ వేస్తే మీ ఎమ్మెల్యే నాకు ఆర్డర్ వేస్తారని తెలిపారు. పనులుంటే మొండిగా వెంటపడి చేసేదాక వదలడన్నారు. చీమకు, దోమకు హానీ చేయని వ్యక్తి, నాకు యాదయ్య దగ్గర మనిషి భారీ మెజార్టీతో గెలిపించండి నియోజకవర్గంలోని దళితులందరికి ఒకే విడతలో దళితబంధు ఇస్తానన్నారు. దళితులంతా బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి యాదయ్యను గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనితహరినాథ్‌రెడ్డి, బిత్తిరి సత్తి, నాయకులు తదితరులు ఉన్నారు.

## కొత్త బిచ్చబిచ్చగాళ్ల మాటలు నమ్మకండీ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వార్డులో ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్ ఎన్నికల ప్రచారం రోడ్డుషో నిర్వహించారు. ప్రజలు ఎమ్మేల్యే ప్రకాశ్‌గౌడ్‌కి హారతులిస్తు ఘన స్వాగలం పలికారు. బీఆర్ ఎస్ జిందాబాద్ ప్యాశ్‌గౌడ్ జిందాబాద్ నినాదాలతో ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే ప్రకావ్ గౌడ్ ప్రజలనుద్ధేశించి మాట్లాడుతు... ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి ఎలాగో కొత్తబిచ్చబాలు వస్తుంటారు వాల మాటలు నమ్మకుండా మనం కేసీఆర్ ఆద్వర్యంలో తెంగాణ రాష్ట్రం అభివృద్ధికి కృచే అవకాశం కోల్పోకూడదన్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా ఎంత మభ్యపెట్టినా మీ అమూళ్యమైన ఓటును కారుగుర్తుపై వేసి సదా మీ సేవలో వుండే మీ ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్‌కి మరోసారి అవకాశ మిచ్చి మీ సేవచేసుకునే భాగ్యం కల్పించాలన్నారు. మాయమాటలు చెప్పే మాయగాళకు దిమ్మదిరిగే మెజార్టీతో మీ ప్రకాశ్ గౌడ్‌ని గెలిపించుకోవాలన్నారు. ప్రజలు ఎప్పటికీ పనిచేసే ప్రభూత్వాలకే మద్దత్తు పలుకుతారన్నారు. ఈ కార్యక్రమయంలో మున్సిపల్ చైర్పసర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, గణేశ్ గుప్త, స్థానిక కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భార్గీగా పాల్గొన్నారు.



# మల్లారెడ్డిపై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలి

- ఎస్వీఎం హెూటల్ నుండి పరారవుతూ పట్టుబడిన పోలీసు అధికారి
- పోలీసు అధికారి వాహనంలో భారీ మొత్తంలో నగదు
- స్వాధీనపరుచుకున్న ఎన్నికల అధికారులు
- మల్లారెడ్డి కాలేజ్ సిబ్బంది డబ్బుల పంపిణీ
- మత గ్రంథంపై ప్రమాణాలు
- పీర్జాదిగూడలో బీఆర్ఎస్ దుశ్చర్య
- ఓటమి భయంతోనే బిఆర్ఎస్ ప్రలోభాలు
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నేతల ఆరోపణలు



పోలీసు అధికారి వాహనం

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 27): మేడిపల్లి మండల పరిధిలోని జంట కార్పొరేషన్ లో బిఆర్ఎస్ నాయకులకు సంబంధించిన నగదు పట్టుబడడం స్థానికంగా చర్చకు దారితీసింది. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి బీఆర్ఎస్ పార్టీ నేతలు కొత్త ఎత్తుగడలను అవలంబిస్తున్నారు ఓటర్లకు డబ్బుల పంపిణీ చేసే సమయంలోనే అదే చెత్తో ఓ మత గ్రంథంపై ప్రమాణం చేయిస్తుండగా సదరు వ్యక్తులను పట్టుకున్న సంఘటన మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదీగూడ కార్పొరేషన్ లో సోమవారం నాడు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించేందుకు గాను బీఆర్ఎస్ పార్టీ నేతలు,మల్లారెడ్డి కాలేజ్ కు చెందిన సిబ్బంది ఓటర్ లిస్టుల ఆదరంగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడమే కాకుండా వారితో ఓ మత గ్రంథంపై ఓటర్లతో ప్రమాణం చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకుని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు,ఎన్నికల అధికారులు వారి వద్ద నుండి రు1.50 లక్ష నగదు,ఓ మత గ్రంథం,ఓటర్ల లిస్ట్,తీసుకున్న వారి పేర్ల వివరాలతో కూడిన మరో లిస్ట్‌ను స్వాధీనం చేసుకున్నాట్లు ఎఫ్ఎస్టీ రాధిక తెలిపారు. అనంతరం పట్టుబడిన నగదు,మల్లారెడ్డి కాలేజ్ సిబ్బందిని అదుపులోకి తీసుకుని మేడిపల్లి పీఎస్ కు తరలించారు.


మల్లారెడ్డి కాలేజీ సిబ్బంది పంచుతున్న డబ్బు


కాలేజీ సిబ్బంది వివరాలను ఎన్నికల అధికారులకు వెల్లడిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఎస్వీఎం హోటల్ నుండి పరారవుతూ పట్టుబడిన పోలీసు అధికారి**

మేడిపల్లి ఎస్వీఎం హోటల్ వద్ద నుండి ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేందుకు గాను కారులో తరలించేందుకు వెళ్తుండగా కాంగ్రెస్ పార్టీ నేతలు అడ్డుకుని మేడిపల్లి చౌరస్తాలో పోలీసులకు అప్పగించారు. అసలు విషయం ఏమిటంటే అ కారులో నగదు తరలిస్తున్న వ్యక్తి పోలీసు అధికారి కావడమే...


నగదును తరలిస్తు పట్టుబడిన పోలీసు అధికారి.


పోలీసు అధికారి ఐ.డి.కార్డ్

**మల్లారెడ్డిపై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలి**

... ఎన్నికలలో అక్రమ పద్ధతులలో గెలిచేందుకు మల్లారెడ్డి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నాడని మల్లారెడ్డిపై ఎన్నికలలో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీర్జాదీ గూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఎన్నిక లలో ఎలాగో ఓటమి తప్పదని తెలిసి మల్లారెడ్డి ప్రలోభాలకు తెరదీశాడని వాపో యారు. ఇప్పటికైన మల్లారెడ్డిపై,కాలేజ్ సిబ్బందిపై చర్యలు తీసుకోని ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి,వంగేటి ప్రభాకర్ రెడ్డి,కవిడే కుమార్,భాస్కర్ బండిరాళ్ల,రంజిత్ రెడ్డి,చింత నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పోలీసు అధికారి వాహనంలో దొరికిన నగదు

**ఇదంతా సొంత పార్టీ నేతల పనేనా...?**

పీర్జాదిగూడ,బోడుప్పల్ జంట కార్పొరేషన్లలో తరచూ పట్టుబడుతున్న బిఆర్ఎస్ నగదుపై సొంత పార్టీ నేతల పనేనని పలు అనుమానాలకు బలాన్ని చేకూరుస్తుంది. మంత్రి మల్లారెడ్డి స్థానిక నాయకులపై నమ్మకంలేక పూర్తిగా కుటుంబ సభ్యులను నమ్ముకోవటంతో స్థానిక నేతలు గుర్రుగా ఉన్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సొంత కాలేజీ సిబ్బంది, విద్యార్థులతో కలిసి తన పని చక్క బెట్టుకుంటున్నారు మల్లారెడ్డి. ఈ విషయం మింగుడు పడని స్థానిక నేతలే మీడియాకు,ఎన్నికల అధికారులకు లీకులు ఇస్తూ... మల్లారెడ్డినీ ఇబ్బందులకు గురిచేస్తున్నరని గుసగుసలు వినిపిస్తున్నాయి. మల్లారెడ్డి గెలుపు ఓటములకు ప్రధాన కారణం కుటుంబ సభ్యులు, సొంత పార్టీ నేతలే కారణం కానున్నారా అనేది వేచి చూడాలి.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దోపిడి తప్ప మరేం లేదు

**మొదటిపేజీ తరువాయి...** మీ అందరిపై రేవంత్‌రెడ్డికి ఎంత ప్రేమ ఉందో వారిని కలిసినప్పుడు అర్థమైంద న్నారు. ప్రజల ఆకాంక్షను గౌరవించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కరువయ్యాయన్నారు. ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధంగా తెలంగాణ రాష్ట్రంలో పాలన కొనసాగుతుందన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుందని ఆరోపించారు. పేదలు, నిరుద్యోగుల సమస్యలు తీరలేదని, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన గడిచినా నిరుద్యోగుల సమస్యలు తీరాయా..? కేసీఆర్ రైతుల కష్టాలు తీర్చారా..కేసీఆర్ పాలనలో ఏ వర్గానికైనా మేలు జరిగిందా..? అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దండుకోవడమే తప్ప ప్రజలకు కేసీఆర్ చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో కోట్లు ఖర్చు చేసి గెలవాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని, ఆ డబ్బు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సొమ్ము ప్రజలకు చెందాలన్నారు. పదేళ్లుగా అటు దేశంలో మోదీ సర్కార్, ఇటు తెలంగాణలో బీఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్నా ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని ఆరోపించారు. మోదీ దేశ సంపదను కొంత్త మంది పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని, రైతుల రుణమాఫీ చేయని మోదీ..తన మిత్రులకు మాత్రం వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకరికొకరు సహాయం చేసుకుంటున్నారని, ధరణి పోర్టల్ పేరుతో మీ భూములను బీఆర్ఎస్ సర్కార్ గుంజుకుందన్నారు. దొరల తెలంగాణలో ప్రజలకు ఒరిగిందేమి లేదని, దొరల తెలంగాణకు చరమగీతం పాడి..ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటిలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దొరల ప్రభుత్వం కావాలో..ప్రజల ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. కొడంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.


విజయభేరి సభలో అభివా దం చేస్తున్న ప్రియాంకగాంధీ, ఏ.రేవంత్‌రెడ్డి

**★ కొడంగల్ నాకు అస్తిత్వాన్ని ఇచ్చింది..పోరాటాన్ని నేర్పింది**
**టీపీసీసీ అధ్యక్షుడు, కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డి**

కొడంగల్ నాకు అస్తిత్వాన్ని ఇచ్చింది.. పోరాటాన్ని నేర్పిందని టీపీసీసీ అధ్యక్షుడు, కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లు రైతులు, విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన పోరాటం చేశానని, ఈ కొడంగల్ గడ్డ..నా అడ్డా అన్నారు. మీ బిడ్డ, మీరు నాటిన మొక్క రాష్ట్రానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిందన్నారు. మీరు పెంచిన ఈ చెట్టును నరికేందుకు కేసీఆర్, మోదీ భుజాన గొడ్డలి వేసేందుకు బయలుదేరారని ఆరోపించారు. కేసీఆర్ లక్ష కోట్లు దోచుకుండు..పది వేల ఎకరాలు దోచుకున్నాడని ఎద్దేవా చేశారు. కొడంగల్ సాక్షిగా చెబుతున్నా..కేసీఆర్‌కు చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో దొరల, గడిల పాలన పోవాలి..ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో ప్రజలు చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. విజయభేరి సభలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, పరిగి కాంగ్రెస్ అభ్యర్థి టి.రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్ విజయభేరి సభలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డితో మాట్లాడుతున్న ప్రియాంకగాంధీ




కాంగ్రెస్ విజయభేరి సభలో పాల్గొన్న ప్రజలు, మహిళలు

# అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైంది



చౌడాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 27): అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైందని ఈశ్వర్ గురుస్వామి అన్నారు. చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు మహబూబ్ నగర్ లోని ఈశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో శివాలయంలో అయ్యప్ప మాలలు ధరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ గురుస్వామి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలన్నారు. ఆచార సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అయ్యప్ప మాల ధరించిన వారిలో కృష్ణాజి, చెన్నయ్య, వినయ్, గిరి, నవీన్ గౌడ్,అనిల్ తదితరులు ఉన్నారు.

**IN THE COURT OF THE HON'BLE VTH ADDL DISTRICT JUDGE, R. R. DISTRICT, AT: L.B.NAGAR**
MV. OP. NO. 99 OF 2023
Between:
SMT.ANI REDDY PREMA LATHA ...PETITIONER
And
SMT.KAKARLA KAMAKSHI 2 OTHERS ...RESPONDENTS
TO,
Barre Anil Kumar, S/o. Late.mugulappa, Occ: Driver, R/o. Adyudayanagar Colony, near Aremaisamma Temple, Kali Mandir, Bandlaguda Jagir, Gandipet Mandal, R.R.District, 500086 & Native of H.No.3-45, Allapur village, Balampet Mandal, Daulathbad, Vikarabad District.
(RESPONDENT NO.3)
Please take notice that in OP NO. 99 OF 2023 filed by the Petitioner for Compensation U/s 166 of 475/1B of AP.MV Rule 1989 R/w Sec 163-a 140 © of M.V.Act, 1988 against you Barre Anil Kumar, S/o. late.Mugulappa (R3) and others and the same is posted to 13/12/2023 for your appearance, you are directed to appear in person or through your advocate on 13/12/2008 at 10.30 a.m before Hon'ble Vth Addl. District Judge, R.R.District, At: L.B.Nagar otherwise the matter will be decided on merits.
//By Order of the Court//
M/S. **NP.RADHAKRISHNA REDDY, K.VISHNU VARDHAN REDDY,**
ADVOCATES
O/0.11-14-394/71B, VAASTHU COLONY, L.B.NAGAR, R.R.DISTRICT -50074
PH: 8897041447 9849527777

# పతుల కోసం సతుల ప్రచారం

▶▶ ఫలించేనా వీరి ప్రయత్నం ▶▶ గరీబోళ్ల నాయకుడు ఒక్క అవకాశం ఇయ్యండి అని ఒకరు

▶▶ మూడోసారి అవకాశం ఇవ్వండి అని మరొకరు ▶▶ పదవి లేక చాలా కాలం అయ్యింది పార్టీలు మారుతుండు అవకాశం ఇవ్వండి



మొయినాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచార పర్వాలు జోరందుకున్నాయి పతుల కోసం సతులు చేవెళ్ల నియోజకవర్గ ప్రజల ఆదరణ పొందేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు భర్తలు ఒక మండలంలో ప్రచారంలో ఒరెత్తిస్తుంటే భార్యలు మరొక మండలంలో గడపగడప ప్రచారం చేస్తూ అమ్మ లెక్కలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తన భర్తను గెలిపించాలని ప్రజల కోసం జీవితాన్ని పణంగా పెట్టి గరీబోళ్ల భూములు ఇళ్ల స్థలాల కోసం జైలు జీవితాన్ని గడిపి వచ్చిన గరీబోళ్ల నాయకుడు చెయ్యి గుర్తుకు ఓటు వేసి నా భర్తను గెలిపిస్తే మన గరీబోళ్ల బ్రతుకులు మారుస్తాడని ఒకరు గడపగడప ప్రచారం సాగిస్తున్నారు

మరొకరు నా భర్త కాంగ్రెస్ పార్టీలో గెలిచి నియోజకవర్గ అభివృాఎద్ధి కొరకు టిఆర్ఎస్ పార్టీలో చేరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృాఎద్ధి చేశాడని మూడవసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తారని కారు గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని మరొకరు ఇంటింటి ప్రచారం సాగిస్తున్నారు





మరొకరు నా భర్త ఒకసారి జిల్లా చైర్మన్ గాను ఒకసారి ఎమ్మెల్యే గాను నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించాడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటి నుండి ఇప్పటివరకు పదవులు లేక పార్టీలు మారుతున్నాడని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పార్టీలు మారుతున్నాడు తప్ప పార్టీలపై ప్రేమతో కాదని తెలుపుతూ కమలం గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని మరొకరు ప్రచారం సాగిస్తున్నారు చేవెళ్ల నియోజకవర్గం మొదట నుంచి కాంగ్రెసు కు కంచుకోట తెలంగాణ ఉద్యమం తర్వాత కంచుకోటకు బీటలు భారీ ఆ కంచుకోటను గులాబీ దళం కబ్జా చేసింది నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమంటూ ప్రచారం సాగిస్తున్నారు కానీ హైదరాబాద్ కు కూత వేటు ధరలో ఉన్న చేవెళ్ల నియోజకవర్గం అభివృాఎద్ధికి నోచుకోలేక బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి నిత్యం రక్తమోడుతూ పాలకులను ప్రశ్నిస్తుంటే చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తరఫున గా గెలిచి చేవెళ్ల చెల్లమ్మగా పేరుగాంచిన సబితా ఇంద్రారెడ్డి ఈసారి మంత్రి పదవులు చేపడుతున్న గాని నియోజకవర్గ అభివృాఎద్ధికి ఆమడ దూరంలో ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు మరి చేవెళ్ల ప్రజలు ప్రగతి పేరుతో ప్రజలను మోసం చేస్తున్న పార్టీకి పట్టం కడతారా లేక ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీకి పట్టం కడతారా అధికార దాహంతో అలమటిస్తూ పదే పదే పార్టీలు మారుతున్న నాయకుడికి పట్టం కడతారా చేవెళ్ల నియోజకవర్గం లో విచిత్రమైన ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి మరి అదృాఎష్టం ఎవరిని వరిస్తుందో ఏ పార్టీ అభ్యర్థి భార్య ప్రచారం ప్రభావం చూపిస్తుందో డిసెంబర్ మూడో తేదీ వరకు వేచి చూడాల్సిందే

# ఇతర పార్టీల సహకారంతో మాత్రమే ప్రకాశ్ గౌడ్ గెలిచారు

▶▶ బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రాజ్బాపాల్ గౌడ్ ▶▶ రాజేంద్రనగర్‌లో నియోజక వర్గంలో తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపు తథ్యం

▶▶ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హయాంలో అరచాకాలు పెరిగి పోయాయి ▶▶ నియోజక వర్గం సమస్యలపై అసంబ్లీలో మాట్లాడని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

▶▶ శంషాబాద్ పేరుకు అంతర్జాతీయం బస్టాండులో పందుల స్వైర విహారం ▶▶ శంషాబాద్ జిల్లా కేంద్రం రాకపోవ డంపై ప్రజలు అసహ్యంగా వున్నారు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు శంషాబాద్ మాజీ ఎంపీపీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతంగి రాజ్బాపాల్ గౌడ్ నిన్న పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు... నా మీద నమ్మకముంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. రాజేంద్రనగర్‌లో భారతీయ జనతాపార్టీ జండా తోకల శ్రీనివాస్‌రెడ్డి ఎగరబోతోంది అందుకు నియోజక వర్గం శంషాబాద్ భీజేపీ కార్యకర్తలు ఈ రెండు రోజులు వీరోచితంగా శ్రమించి ప్రజలకు చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఎప్పుడూ తన సొంత బలంతో గెలువలేదు ఇతర పార్టీల సహకారంతో పొత్తులతోనే గెలుపొందారన్నారు. బీజేపీ అలయెన్స్‌తో గెలుపొందారు. ఈ దఫా బీజేపీ అభ్యర్థి రాజేంద్రనగర్‌లో భారీ మెజార్టీతో గెలువ బోతున్నార్నారు. మైలార్‌దేవుపల్లిలో రెండు దఫాలుగా కార్పోరేటర్‌గా విజయం సాధించి తన బలమేంటో నిరూపించుకున్న తోకల శ్రీనివాస్‌రెడ్డికి బీజేపీ టికెట్ కేటాయించడాన్ని మేమందరము స్వాగతిస్తున్నామన్నారు. ఆయన విజయం కోసం అందరం సమిష్టిగా కష్టదుతామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హయాంలో నియోజక వర్గంలో అన్ని అక్రమాలే రాజ్యమేలుతున్నాయన్నారు. బీఆర్ఎస్ గూండాయిజం దొరతనం పెరిగిపోయింది ప్రజలు అసహించు కుంటున్నారన్నారు. రాజేంద్రనగర్‌లో అభివృద్ధి ఎక్కడి గొంగడి అక్కడి చందగానే వున్నదన్నారు. శంషాబాద్ పేరుకు అంతర్జాతీయంగా పేరుంది కానీ బస్టాండులో పందులు స్వైర విహారం చేస్తాయన్నారు. మెరుగైన హస్పత్రి లేదు శంషాబాద్‌లో జిల్లా కేంద్రం ఏర్పటు చేస్తామని విఫలమమైయారు. శంషాబాద్‌లో వున్న మార్చురీని ఎత్తేశారు ఇప్పుడు ఉప్మానియానే దిక్కైందన్నారు. రాజేంద్రనగర్ సమస్యలపై ఏనాడు అసంబ్లీలో మాట్లాడిన పాపాన పోలేదు మన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌అని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి 111జీఓతో కొత్త నాటకమాడుతున్నారన్నారు. అందుకని నియోజక వర్గం ప్రజలు సమయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు ఈ సార్టీ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి రాజేంద్రనగర్‌లో భారీ మెజార్టీతో గెలువ బోతున్నారని జోస్యం చెప్పారు. బీజేపీ కార్యకర్తలు అందరం సమిష్టిగా కష్టపడి బీజేపీ అభ్యర్థిని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొండ శేకర్ గౌడ్, లక్ష్మయ్య, శ్రీధర్‌రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు తథ్యం : బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని బీజేపీ నాయకులు కిరణ్‌కుమార్, డి.అరుణ్‌కుమార్, నరేష్‌గౌడ్, బబ్లు తదితలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు బీజేపీ పార్టీని ఓటు వేసి గెలిపించడం ఖాయమన్నారు. దేశ ప్రజల కోసం ప్రధాని మోడీ అనేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు. ఈ మేరకు అందరూ బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : ప్రధాని మోడీ సభకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్తున్న దృశ్యాలు

# అందుబాటులో ఉంటా..ఆదరించండి : బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్





మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 27): ప్రజ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని తనని ఆశీర్వదించాలని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తురు,కొత్తగూడ ,కందుకూరు,మహ్మద్ నగర్,దెబ్బడగూడలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే పెన్షన్లతో పాటు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.రైతులకు మద్దతు ధర కల్పించడంతో పాటు రైతు భీమా అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.మహేశ్వరంలో 100 పడకల ఆస్పత్రి కట్టిస్తానని మాట తప్పి 30 పడకల ఆస్పత్రికే పరిమితం చేశారని ,డాక్టర్లు సిబ్బంది లేరని ఎలక్షన్లలో గెలవాలని కుల సంఘాల నాయకులకు ప్రతీ ఏరియాలో భూములిస్తూ ఎరవేస్తుండటం సిగ్గు చేటుని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన ఈ నియోజకవర్గ బిడ్డ సిరిపురం యాదయ్య కుటుంబాన్ని ఇంతవరకు ఆదుకోలేదని ,బడంగ్ పేటలో 60-70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న దళితుల భూములను లాక్కుని కట్టిన గ్రంథాలయానికి మంత్రి భర్త పేరు పెట్టుకోవడం సిగ్గు చేటని , అభివృద్ధి పేరుతో దళితుల, పేదల భూములను లాక్కోవడం దుర్మార్గమని తెలిపారు.వందల వేల ఎకరాలు కబ్జా చేసుకున్న బీఆర్ఎస్ లీడర్ల, భూ బకాసూరుల భూములు స్వాధీనం చేసుకునే దమ్ము లేదా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఓ డమ్మీ యని,మేడ్చల్ నుండి వలస వచ్చి పోటీ చేస్తు న్నడని,బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలిద్దరూ కాంగ్రెస్ నుండి వచ్చిన వలసపక్షులేనాని అన్నారు.మీకు అండగా ఉంటూ బీఆర్ఎస్ అరాచకాలపై, ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతున్నదని అన్నారు.వలస పక్షులను ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని తెలంగాణ సమాజానికి చేతులెత్తి వేడుకుంటు న్నామని తెలిపారు.వీటిపై ప్రశ్నిస్తున్న బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయి స్తున్నరు. గణేష్ మండపాలు పెడితే పోలీసులతో కేసులు పెడుతున్నరు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి చేస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నరని



అన్నారు. నంద నవనం కాలనీలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేస్తే పట్టించుకోరని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఇంకా మౌనంగా ఉంటే రేపు బొట్టు పెట్టుకని, కంకణం కట్టుకుని కూడా తిరగలేరని ,మీ ఇండ్లమీదకొచ్చి దాడులు చేస్తరని అన్నారు.మీ ఆస్తులను లాక్కొంటరని గల్లీకో ఖాసీం రజ్వీ పుట్టకొస్తడని అన్నారు.. అందుకే బీఆర్ఎస్ ను బొందపెట్టాలి. బీజేపీని గెలిపించి రామరాజ్యం తెచ్చుకుందామాని తెలిపారు బీజేపీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇండ్లిస్తా,ఉచిత విద్య, వైద్యం అందిస్తామని , మీ పిల్లలకు నాణ్యమైన విద్యవైద్యం బీజేపీతోనే సాధ్యమని ,వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తుందని తెలిపారు. ఆరోగ్య బీమా, ఫసల్ బీమా సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్, సర్పంచ్‌లు పల్లే వసంత కృష్ణ గౌడ్,సాధ మల్లారెడ్డి, ఎంపీటీసీలు బొక్క జ్యోతినర్సింహ్మారెడ్డి,ఎల్మటి లక్ష్మీదేవేందర్‌రెడ్డి , బక్క మల్లేష్, నాయకులు తేరటి లక్ష్మణ్, బాబుగౌడ్, బండి నర్సింహ్మా, కొంత జంగారెడ్డి, రామకృష్ణ,అంజిరెడ్డి,యు మహేందర్, సత్యనారయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటౌ డౌన్ షురూ....!

ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్ది నేతల్లో టెన్షన్ మొదలైంది. ప్రచారానికి సమయం తక్కువగా ఉండటంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి రాజకీయ చదివింపులు స్టార్ట్ చేశారు. ఎలా అయినా ఎన్నికల్లో గెలిచి తీరాలని భగీరథ ప్రయత్నాలే చేస్తున్నారు. అందివచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా ముందుకెళ్తున్నారు. అన్ని కేటగిరీల ఓటర్లను టార్గెట్ చేస్తూ అడిగినంతా తాయిళాలు సమర్పిస్తున్నారు. ఎన్నికల్లో పోటీపడే అభ్యర్థులు ఎమ్మెల్యేగా గెలిచి అధ్యక్ష అని అనాలని ఉవ్విళ్లురుతున్నారు. ఓటర్లను తమ వైపు ఆకర్షించుకోవడానికి ప్రయత్నాలను మొదలు పెట్టారు. ఎన్నికలలో ఎలా అయినా గెలవాలని తమ వద్ద ఉన్న అన్ని అస్త్రాలను అభ్యర్థులు ప్రయోగిస్తున్నారు. ఖర్చుకు ఏ మాత్రం వెనకాడకుండా నాయకులు భగీరథ ప్రయత్నమే చేస్తున్నారు.

గల్లీ లీడర్లు, కాలనీ పెద్ద మనుషులు, యూత్ ఇలా అన్ని రకాల ఓటర్లు తమ చేయి దాటిపోకుండా వారికి కావల్సినవన్నీ సమకూరుస్తున్నారు. ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించాలని వ్యూహ ప్రతి వ్యూహాలను అమలు చేస్తూ, ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్నారు. ఇక మేడ్చల్ మండలంతో పాటు నియోజకవర్గంలో రోజు రోజుకు ఎన్నికల వేడి ముదురుతోంది. చలికాలం మొదలైన నేతల్లో ఎన్నికల వేడి తగ్గడం లేదు. రాత్రింబవళ్లు ప్రచారంలో పాల్గొంటున్నారు. గెలుపు కోసం దేనికైనా సిద్ధం అంటూ ఓటర్లను అకట్టుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

- మొదలైన ఓట్ల బేర'సారా'లు....
- కోటి వరాలైనా ఇస్తూ...
గంపగుత్తగా ఓట్లకు అభ్యర్థుల గాలం
- ఓటర్ల మనసు దోచేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు
- ఖర్చు ఎంతయినా సరే... ఓట్లు పడాల్సిందే...!
- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నేతల ఫీట్లు
- పసందైన విందులతో జోరందుకున్న ప్రచారం
- అడిగిన బ్రాండ్ మందు.. కోరిన వంటతో దావత్లు
- రహస్య స్థావరాల్లో మద్యం నిల్వలు రెడీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి /మేడ్చల్, మేజర్‌న్యూస్ (నవంబర్27):** అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. మరో మూడు రోజుల్లో ఓటరు తమ తీర్పు వెల్లడించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఓటరు మహాశయులను ప్రసన్నం చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు అతిధి మర్యాదలతో సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలోని తాండూరు,పరిగి,కొడంగల్,వికారాబాద్ నియోజవర్గాల్లోని అన్ని మండలాల్లో మేడ్చెల్ నియోజకవర్గంలోని మేడ్చల్ మండలంతో పాటు నియోజకవర్గంలో అతిరథ మహారథులు తమ అభ్యర్థుల తరపున బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్ తో ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయగా, సభలు, వివిధ మీటింగ్లలకు హాజరైన జనాలకు రూ.300ల నుండి రూ. 500ల చొప్పున డబ్బులు పంపిణీ చేస్తూనే ఉన్నారు. చోటా మోటా నేతలకు విందులు, రవాణ ఖర్చులు భరిస్తూ ఓటర్ల పై ఎక్కడా లేని ప్రేమ కురిపిస్తున్నారు. ఇప్పటికే మండలంతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల వద్ద, ఫంక్షన్ హాల్లు, హోటళ్ల వద్ద ఆయా పార్టీల కార్యకర్తలు, అనుచర గణాలు, కుల సంఘాల లీడర్లతో కిటకిటలాడుతున్నాయి. గ్రామాలలో వార్డుల వారిగా బాధ్యతలు మోస్తున్న ఇంచార్జిలు, ద్వితీయ శ్రేణి నేతలంతా ఇంటింటా ప్రచారం పేరిట



ఓటర్ల ప్రలోభాలకు రేడీ

ఓటర్లను బుజ్జగిస్తూ అడిగిన వాటికి కాదనకుండా నచ్చచెపుతూ భరోసా కల్పిస్తున్నారు. కొందరు అపార్ట్మెంట్లలో వార్డులకు సంబంధించి యువజన సంఘాల నేతలు తమ సమస్యలను ఏకరువు పెడుతూ పట్టుబట్టి నేతల నుండి అడిగినవన్ని రాబట్టుకుంటున్నారు. గ్రామాల్లో యువజన సంఘాలు క్రికెట్ కిట్లు, కుల సంఘాలు, ఫంక్షన్వాలు కు సంబంధించి సామాగ్రి, వంట పాత్రలు, దేవాలయాలకు సంబంధించి మైక్లు, సౌండ్ సిస్టమ్లు అడిగి సాధించుకుంటున్నారు.

★ ఈ నెలాఖరుతో ముగియనున్న మద్యం పాలసీ...

పాత మద్యం పాలసీ గడువు ఈ నెలాఖరుతో ముగియనుండగా ఎన్నికల పుణ్యమా అని మద్యం వ్యాపారులకు కాలం కలిసొచ్చినట్లయింది. రాజకీయ పార్టీల నేతలు మద్యం విషయంలో ఎవరికీ చిక్కకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఓటర్లకు ఇంటికో మద్యం సీసా పంపిణీపై కసరత్తు సాగిస్తున్నారు. వికాకారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలైన కొడంగల్,తాండూరు,పరిగి,వికారాబాద్ అన్ని మండలాల్లో,మెడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్ పేట్, కీసర, ఘట్కేసర్ మండలాలలో ఓటర్లకు మద్యం పంపిణీ, మాంసాహారాలతో విందుభోజనాలు జోరుగానే సాగుతున్నాయనే మాటలు వినిపిస్తున్నాయి.

రెండు రోజుల్లోనే ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మండలాలలోని ఆయా గ్రామాల్లో రాజకీయ ప్రాబల్యం ఉన్న చోట్ల మద్యం ఇప్పటి నుండే ఏరులై పారుతుంది. వైన్ షాపులు, బార్లలో మద్యానికి విపరీతమైన గిరాకి ఏర్పడటం గమనార్హం. పాత మద్యం పాలసీ గడువు ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో మద్యం వ్యాపారులకు ఈ నెలలోనే భారీగా అమ్మకాలు కొనసాగుతున్నాయి. అయితే ఎక్సైజ్ అధికారులు షాడో టీంల ద్వారా నిఘా పెంచి చెక్ పోస్టుల వద్ద, బెల్ట్ షాపుల నిర్వాహకుల వద్ద నిల్వ చేసిన అక్రమ మద్యం నిలువలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు.

## కాంగ్రేస్ గెలుపు కోసం గడప గడపకు ప్రచారం

- టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి
- బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరికలు



రాంపూర్ గ్రామంలో బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్లో చేరిన నాయకులు.

కోట్ పల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 27):వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకోసం కోట్ పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎం ఏ వహీద్ మియా ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్ కుమార్ ను బారి మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

★బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్లోకి చేరికలు.... కోటపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు అర్థ మైపాల్ రెడ్డి, నర్సింలు, మహేష్ లు వహిబ్ మీా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వహీద్ మియా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## ఆనంద్ అన్న గెలుపు కోసం... కారుకు ఓటేద్దాం

★ మండల సీనియర్ నాయకుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న వేణుగోపాల్ రెడ్డి.

ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 27):మండల పరిధిలోని దోర్నాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ ని వీడి సోమవారం మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు తోడ్పడుతామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే అభివృద్ధి సాధ్యమని అందుకు మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్రాంరెడ్డి, ఆఫీస్,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వంద అబద్దాల కేసిఆర్ బంగారు తెలంగాణా అంటూ

# తాగుబోతుల తెలంగాణాగా మార్చాడు

- ఝూట కేసిఆర్‌ను సాగనంపుదాం
- ఇందిరమ్మ రాజ్యాన్ని సాదించుకుందాం
- మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్



**మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్27):** కేసిఆర్ రోజుకో చోట,పూటకో మాట నిండ అబద్దాలు మాట్లాడుతూ బంగారు తెలంగాణా అంటూ వీధికో బెల్టు షాపులుపెట్టి మన కుటింబికులను సోమరిలుగా మార్చాడని ఈ ఎన్నికలలో తగిన బుద్ది చెప్పాలని మాజీ మంత్రీ జి.ప్రసాద్‌కుమార్ పేర్కోన్నాడు. న్నికల సమయం లో కల్లి బొల్లి అబదాల మాటలాడుతూ అల్లుడొస్తే ఏట పండుకునాలే, మన బిడ్డ ఎక్కడ బట్టలు మార్చుకునాలి, మన కోడి, మేక ఎక్కడ కట్లాని నేను డబల్ బెడ్డురూంలు మంజూరిస్తానని ఝూట మాటలు చెప్పి దళితుని సి.ఎం,3ఎకరాల భూమి,లక్ష రుణమాఫి,ఇలా ఎన్నో అబద్దాలు చెప్పి కల్వ కుంట్ల కుటుంబం లబ్దీ పొందిందని అయన అన్నారు.కాంగ్రెస్ మెనిఫెస్టోను కాఫి కొడుతూ నేనువారి కంటే మంచిపత కాలిస్తానని అన్నారు. ఇప్పటివరకు అధకారం పొందింది ఎవ్వరని ఉద్యోగులకు 4నెలలపాటు జీతాలు కూడ ఇవ్వడం లేని కేసిఆర్ మళ్ళి అబద్దాలు మొదలు పెట్టాడనిఎవ్వరు నమ్మేస్థితిలో లేరని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభూ త్వం రాగానే 6గ్యారంటీలు సౌభాగ్యలక్ష్మి, బస్సులో మైహిళలకు ఫ్రీగారవాణా, 500 గ్యాస్ ఇల్లు నిర్మాణానికి 6లక్షలు ఏక కాలంలో రుణమాఫి ఇలా పథకాలు అము చేస్తాము కేసిఆర్ లాకా అబద్దాలు కాంగ్రెస్ ఆడదని ఆయన అన్నారు.రైతు బీమా వచ్చేది కేసిఆర్ అల్లుడు ఓట్లు దండుకుంటామని అనడంతో ఈసి,ఆపిందని మన జనవరి నుండి ఏకకాలంలో 15000 రైతుల ఖాతాలో జమచేస్తామని అన్నారు.నాయకులు సుభాస్‌యాదవ్,కొండల్‌రెడ్డి,క్రిష్ణారెడ్డి ,రమేశ్వర్,దివాకర్‌లు మాట్లాడు బిఆర్‌యస్ చేపట్టిన ప్రజావ్యతిరేక కార్యక్రమాల చేత విసిగి పోయారు ప్రజలు సరైనబుద్ధి చెప్పాలని వారు సూచించారు.ఈ నెల 30 తేదిన జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు,గణేష్,ఫస్సి,తదితరులు ఆవేశంగా బిఆర్‌యస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. కొండల్‌రెడ్డి,పట్లూర్‌ఎంపిటీసి సురేశ్‌స్వప్నలు పంచలి గాల్‌నుండి వెయ్య బైకులతో బారి బైకు ర్యాలినిర్వహించారు. యువకులు, మైహిళలు స్వచ్చందంగా తండోపతండాలుగా ప్రసాద్‌కుమార్ ను గణంగా ఆహ్వానించారు. మెతుకును ఓడించడమే తమ ఏకైక లక్ష్యమనికొండల్‌రెడ్డి, సురేశ్‌లు శపదం చేశారు.



## కెసిఆర్ కారు గుర్తుకే మన ఓటు

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌ను మరోసారి గెలిపించండి
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్



మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(నవంబర్27)ఃమిషన్ భగీరథ నల్లా నీటినితో ఆడబిడ్డల నీటి బాధలు తీసిన కెసిఆర్ కారు గుర్తుకే మీ ఓటు వేయాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ తెలిపారు. సోమవారం ఆమె మండల పరిధిలోని మేకవనంపల్లి, మేకవనంపల్లి తండాలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పేదింటి మహిళలకు నెల నెల 3000 వేల ఆర్థిక సహాయం, 400 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే మరోసారి దీవించి, కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ మొదటి క్రమసంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్కక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం
28 నవంబర్ 2023

# కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి

## -ప్రతి ఇంటికి మంచినీళ్లు అందించిన భగీరథుడు -ఎమ్మెల్యే కాలె యాదయ్య -సభ సక్సెస్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : 100కిలో మీటర్ల నుంచి ఈ ప్రాంతానికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించిన భగీరథుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రజాఆశీర్వాద సభలో ప్రసంగించారు. 50ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, మహిళలు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, నీటి, కరెంట్ కోసం అష్టాకష్టాలు పడ్డారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో అభివృద్ధి చేశారని, 33జిల్లాలో కలెక్టర్ భవనాలు, రైతు సమస్యలు చర్చించడానికి రైతువేధికలు నిర్మించారని, 29 రాష్ట్రాల్లో లేని సంక్షేమాభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో చాలా మంది దళితులు ఉన్నారని, అందరికి దళితబంధు ఇవ్వాలని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. 111జీవోపై ప్రజల్లో ఆపోహ ఉందని, దానిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ఆలూరులో 1200ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, పెద్ద మంగళారంలో వెయ్యి ఎకరాలు, రంగారెడ్డి-వికారాబాద్ మధ్యలో 500ఎకరాల భూమిలో కంపెనీ ఏర్పాటు చేయాలని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్, శంకర్‌పల్లి కేసీఆర్ దయవల్ల కంపెనీలు వచ్చాయని, ఎంతోమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. ఈ ప్రాంతంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ నగరం గండిపేట్ వరకు రావడంతో చేవెళ్ల ప్రాంతాని కూడా హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేయాలని కేసీఆర్‌ను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు విజయలక్ష్మిరమణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీలు మాలతికృష్ణారెడ్డి, పట్నం అవినాష్‌రెడ్డి, కాలె శ్రీకాంత్, కాలె జయమ్మ, గోవిందమ్మగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, సీనియర్ నాయకులు దేశమల



ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు స్వప్న, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోలీస్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొంపల్లి అనంత్‌రెడ్డి, మంగలి యాదగిరి, మద్దెల చింటూ, మద్దెల జంగయ్య,పత్తేపురం వెంకట్‌రెడ్డి, అలీబాయ్, చంద్రశేఖర్‌రెడ్డి, జహంగీర్, రమేష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు ఉన్నారు. సభ సక్సెస్....చేవెళ్లలో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ కార్యకర్తలో జోష్ నిండింది. సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు రావడంతో స్థానిక ఎమ్మెల్యే కాలెయాదయ్య ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే నాగలి అందజేశారు. పలు హామీలు ఇవ్వడంతో కార్యకర్తల్లో నూతనుత్తేజం నెలకొంది. చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదనే రీతిలో సభ సక్సెస్ అయ్యిందని ఈ సభ ద్వారా తెలంగాణ మళ్లి కేసీఆర్ ప్రభుత్వమే రాబోతుందని పలువురు చర్చించుకుంటున్నారు. కేసీఆర్ సభకు ఎమ్మెల్యే నాయకత్వంలో భారీగా జనసమికరణను తరలించారు.

# మైసిగండిలో వైభవంగా ప్రారంభమైన జాతర బ్రహ్మోత్సవాలు

**-సోమవారం నుండి డిసెంబర్ 2వరకు కొనసాగనున్న అమ్మవారి జాతర ఉత్సవాలు -రాష్ట్ర నలుమూలల నుండి తరలిరానున్న భక్తులు, సందర్శకులు**

**-తొలిరోజు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారికి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభహారతితో పూజలు**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): రాష్ట్ర రాజధానికి అతిచేరువలో శ్రీశైలం -హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన, దక్షిణ తెలంగాణలోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత ఆలయంలో సోమవారం వార్షిక జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 2వ తేది వరకు కొనసాగే జాతర ఉత్సవాలకు రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నుండే కాకుండా రాష్ట్ర నలుమూలలకు చెందిన వివిధ జిల్లాల భక్తులు, ప్రజాప్రతినిధులు, సందర్శకులు వేల సంఖ్యలో హాజరుకానున్నట్లు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతలు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం అమ్మవారికి అమ్మవారికి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభ హారతి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా 28న విశేష పూజలు, రాత్రికి పుష్పరథోత్సవం (చిన్నతేరు) కార్యక్రమాలు ఉంటాయని, 29న రాత్రికి అమ్మవారి రథోత్సవం (పెద్దతేరు) ఈనెల 30న విశేషపూజలు, అమ్మవారికి బోనాలు, బండ్లుతిప్పుట కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. అంతేగాకుండ డిసెంబర్ 1న కార్తీక దీపోత్సవం సందర్భంగా మహాలింగార్చన, పుష్పార్చన కార్యక్రమాలు ఉంటాయని, డిసెంబర్ 2న అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరణతో ఉత్సవాలు ముగుస్తాయని ఈ సందర్భంగా ఫౌండర్ ట్రస్టీ లక్ష్మిసిరోలీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతలు వివరించారు. ఆయా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని లక్ష్మిసిరోలీ, స్నేహలతలు కోరారు.

# స్వయంభూశివాలయంలో రేవంత్‌రెడ్డి కుటుంబీకుల ప్రత్యేక పూజలు

**★తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆలయంలో కోటి దీపాల వెలిగింపు ★పూజల్లో పాల్గొన్న అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి దంపతులు, వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి దంపతులు, కాంగ్రెస్ నాయకులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27):మాడ్గుల మండలం పెద్దమాడ్గుల సమీపంలోని స్వయంభూ శివాలయంలో సోమవారం తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి కుటుంబీకులు, కాంగ్రెస్ నాయకులు, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని చేపట్టిన ఈ పూజల్లో రేవంత్‌రెడ్డి అత్తామామలైన అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, పారిజాతమ్మ దంపతులతో పాటు వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి వసుంధరమ్మ దంపతులు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి, రేవంత్‌మిత్రమండలి మండల అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు మొగుతాల కృష్ణయ్యలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా వారు లింగార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా స్వయంభూ శివాలయంలో భక్తులు కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ రావాలి

**★మీ బిడ్డగా వస్తున్నా..ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి: కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్**



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): మన బిడ్డల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో సోమవారం ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జడ్‌పిటిసి ఎం. శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిపి ప్రియాంక, కేశంపేట జడ్‌పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ జిల్లెల్ల బాల్‌రెడ్డి పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, 6 గ్యారంటీ పథకాలు అమలు, మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, యువ వికాసం పథకం, చేయూత పథకం అమలుచేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల్లో 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ ప్రకటించిన తర్వాత గత పదేళ్ల కాలంలో అధికారంలో ఉండి ఇవ్వని కేసీఆర్ ఇప్పుడు 400 రూపాయలకే ఎలా ఇవ్వగలమని చెబుతాడని ప్రశ్నించారు. బిజెపి అంటే అధిక ధరలు, పన్నులు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మకం విపరీతంగా పెరిగిపోతున్న దేశం అప్పులు ఏమి చేయలేదన్నారు. ప్రజలంతా చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని వీర్లపల్లి శంకర్ ప్రజలను వేడుకున్నారు. నా గెలుపు కోసం నాకు మద్దతు తెలిపిన చేగూరు ఉమ్మడి గ్రామాల ప్రజలకు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి లు మాట్లాడుతూ అబద్దాలకోరు, మాటల ద్వారా గారడి చేసే కేసిఆర్ కుటుంబ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అంతకుముందు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మోత్కులగూడ, ఈదులపల్లి, వెంకమ్మగూడ, బండోని గూడ, బుగ్గని గూడ, నర్సప్పగూడ లలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నరసింహులు, మాజీ సర్పంచులు గురురాజారావు, మన్నెమ్మ, కావలి కృష్ణ, నాయకులు ఎం.రాజుగౌడ్, పసుల బుచ్చయ్య, డి వేణు, సాములయ్య, వడ్డె శ్రీను, నర్సింహులు, మల్లేష్, మల్లాపూర్ యాదయ్య, రాజశేఖర్, మంకాల శ్రీశైలం, భీమయ్య, బుగ్గ శ్రవణ్, సాలయ్య, పాండు,. తులసి రామ్ నాయక్, ప్రభయ్య, లింగం, సిపిఎం శ్రీనివాస్, బొమ్మగల నర్సింహులు, రవీందర్, అబ్దుల్ గని, ఖాదర్ గోరి, కాట్న సురేందర్, చిందం నర్సింహులు, కరుణాకర్, నర్సింగ్‌రావు, బిసా బాలయ్య, తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**★జడ్పీఫ్లోర్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 27):ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేస్తుందని రంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసే ధోరణితో ఎన్నికల వేల రైతు బంధు ఇస్తామని, సాధ్యం కాని హామీలు ఇస్తూ బూటక మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఇన్ని రోజులు ఇవ్వని రైతు బంధు ఇప్పుడు ఇవ్వాలని తొందర పెట్టడం దారుణమన్నారు. ఎన్నికల కమీషన్‌కు దరఖాస్తు పెట్టినపుడు, ఎలక్షన్ కమీషన్ రైతుబంధు ఎన్నికల సమయంలో ఇవ్వకూడదని చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయినా హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో చెప్పడంతో ఆయన వాఖ్యలను పరిగణలోకి తీసుకుని రైతుబంధు నిలిపి వేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు 15 వేలు,కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని జంగారెడ్డి తెలిపారు. అధికార పార్టీ ఎన్నిల మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని అన్నారు.

### అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు

# పకడ్బందీగా నమోదు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భారత ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యయ పరిశీలకులు బి.ఆర్. బాలక్రిష్ణణ్

**● భారత ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యయ పరిశీలకులు బి.ఆర్. బాలక్రిష్ణణ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలను తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యయ పరిశీలకులు బి.ఆర్. బాలక్రిష్ణణ్ సూచించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరములో ఐదు నియోజక వర్గాలలో చేపట్టిన ఎన్నికల ఎర్పాట్లపై జిల్లాకు వచ్చిన ప్రత్యేక జిల్లా వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీనా, బాలా సాహెబ్ బాపూరావు, రాచకొండ అదనపు పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, డిసిపి, లు శబరీష్, జానకి,ఎంసిసి, ఎంసిఎంసి, జిఎస్‌టీ, ఇన్ కంటాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, ఎల్.డి.ఎం, వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐదు నియోజకవర్గాల లో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్ర పరిశీలకులకు వివరించారు. కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మోడకల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ఎన్నికల్లో అక్రమంగా నగదు పంపిణీ, మద్యం, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధం మైనా కార్యక్రమాలు జరగకుండా ఎస్ ఎస్ టీ, ఎఫ్ ఎస్ టీ బృందాలు ఇప్పటి వరకు చేసిన కేసులు, పనులకు సంబంధించి పూర్తి వివరాలను తెలిపినారు. సీ–విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 381 ఫిర్యాదులు రాగా వాటికి సంబంధించి సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. కంట్రోల్ రూమ్కు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను తెలిపినారు . ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు డీఏవీపీ, డీఐపిఆర్ రేట్లు, ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, సోషల్ మీడియా, ఫేక్ న్యూస్, పెయిడ్ న్యూస్ వివరాలను తెలిపినారు అలాగే సామాజిక మాధ్యమాలలో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘునలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియా సెల్ యాక్టివ్గా పని చేస్తుందని ఇదే విధంగా ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకు కొనసాగించాలని ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్ ఛానళ్ళలో వచ్చే ఆయా రాజకీయ ప్రకటనలు, రాజకీయ ప్రచారాల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్ చేస్తున్నాము అని వివరించినారు .స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బి.ఆర్. బాలక్రిష్ణణ్ , అన్ని రకాల నగదు, మద్యం, బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానిత బ్యాంక్ లావాదేవీలు, లక్ష దాటిన ట్రాన్సాక్షన్స్ పట్ల పరిశీలించాలని, బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేట్ జీఎస్టి, సెంట్రల్ జి.ఎస్.టి. అధికారులు గోదాములను తనిఖీ చేయాలని, ప్రలోభపరిచే ఎలాంటి వస్తువులనైనా, బహుమతుల పట్ల క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచాలని, మూడు రోజుల లోపే పోలింగ్ ఉన్నందున అన్ని రకాల టీములు క్షేత్రస్థాయిలో గట్టి నిఘా పెంచాలని తెలిపారు. అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్స్ రెండు రోజులు క్షేత్రస్థాయిలో టీముల పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం రోజువారి వివరాలు వ్యయ పట్టికలు, సీజింగ్ చేసిన వివరాలు, ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఆదాయపు పన్ను శాఖ, బ్యాంకింగ్ రోజువారి లావాదేవీలు, అనుమానిత చెల్లింపు వార్తలు, సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్ యూట్యూబ్, ఇంస్టాగ్రామ్,లను నిత్యం గమనిస్తూ వ్యయ వివరాలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు, ఈ సందర్బంగా వారు జిల్లా ఎన్నికల పరిశీలకులకు మరియు జిల్లా ఎన్నికల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు.జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్ల గురించి జిల్లా ఎన్నికల అధికారి మరియు అదనపు పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి , డిసిపి, శబరీష్ , పిపిటి ద్వారా అబ్జర్వర్లకు వివరించారు.

### జిల్లా కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ పరిశీలన

# ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్ధేశం

**సిసి కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశం**



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః మండలంలోని బోగారం హోలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ పరిశీలించారు. సోమవారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అదికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఐదు శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ గదులను స్వయంగా వెళ్ళి కలియదిరిగి అందులో ఉన్న ఏర్పాట్లు ఎలా ఉన్నాయనే వివరాలను స్వయంగా తెలుసుకొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ , మాట్లాడుతూ కౌంటింగ్ కు హాజరయ్యే సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ భవనం ఆవరణలో గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ ఏజెంట్లు వచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరికి నిర్దేశించిన మార్గాలను సూచిస్తూ అవసరమైన చోట్ల సూచిక బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ నిర్వహణ సమయంలో ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని, అందులో సీసీ కెమెరాలు, వేగవంతమైన నెట్ సౌకర్యం, కంప్యూటర్‌లు, సీటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.కౌంటింగ్ కేంద్రంలో ఐదు నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపైఅధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ లో, కారిడార్ లో జరిగే విషయాలు కూడా రికార్డ్ చేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ హాళ్ళలో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం తగిన ఏర్పాట్లు చేయాలని, కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ సమయంలో వచ్చే కౌంటింగ్ ఏజెంట్ల కోసం టాయిలెట్ల సౌకర్యం, కౌంటింగ్ హాళ్ల వద్ద ఏజెంట్ల కోసం త్రాగునీటి వసతి కల్పించాలని, కౌంటింగ్ లో పాల్గొనే సిబ్బంది కోసం భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలు సకాలంలో మీడియాకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చూడాల్సిందిగా తెలిపారు. దీనిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### అన్ని వర్గాల ప్రజల మద్దత్తుతో

# ఎమ్మెల్యే పైలెట్ గెలుపు ఖాయం

**● తాండూరులో గర్జించిన బీసీ సంఘం నేతలు ● ఎమ్మెల్యేకు మెజారిటీ తెచ్చి తీరుతాం ● బీసీ నేత రాజ్ కుమార్ వెల్లడి**



తాండూరు పట్టణంలో ఎమ్మెల్యేకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీసీ సంఘం నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గెలుపుకోసం అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా మద్దత్తు తెలుపుతున్నారని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్ కందుకూరి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే తాండూరు పట్టణంలో సోమవారం నాడు బీసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కాళికదేవి ఆలయం నుండి సర్దార్ పటేల్ చౌక్ వరకు పెద్ద ఎత్తున ప్రచారం తోపాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల నుండి మంచి మద్దత్తు ఉన్నదని,దింతో వేల మెజారిటీ తో గెలుపొందనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రోహిత్ రెడ్డి కోట్లాది రూపాయల అభివృద్ధిని సాధించారని,ఇందులో భాగంగానే డిగ్రీ కాలేజ్ భవనం,గురుకుల పాఠశాలలు, పట్టణం తోపాటు ప్రతి గ్రామానికి కోట్లాది రూపాయల నిధులు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. ఆయన గెలుపును ఎవ్వరు ఆపలేరని రాజ్ కుమార్ వెల్లడించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు కుట్ర పన్నుతున్నారని,ఆ కుట్రలను భగ్నం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన వెల్లడించారు. రోహిత్ రెడ్డి గెలుపొందుతేనే తాండూరు ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అంతకు ముందు కాళికదేవి మందిరం నుండి భద్రేశ్వర చౌక్,గాంధీ చౌక్,మర్రిచెట్టు, ఇందిరా చౌక్ మీదుగా సర్దార్ పటేల్ చౌక్ వరకు భారీగా ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంఘం నేతలు:సయ్యద్ సుకుర్, వెంకటేష్,జ్యోతి, అనిత, బస్వరాజ్,పాండు గౌడ్,డి.వై ప్రసాద్,ధన్ రాజ్, వెంకట్,నిఖిల్,అఖిల్, ప్రవీణ్ గౌడ్,నవీన్, సురేందర్,శ్రీనివాస్,చాకలి రఘు,తదితరులు పాల్గొన్నారు.

# నీ స్థాయి తెలుసుకొని మాట్లాడు

**★ ఉప సర్పంచ్ వ్యాఖ్యలు ఖండించిన కందాడి శ్రీకాంత్ రెడ్డి**



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః ఎన్నికల ప్రచార వేడిలో తన స్థాయి మరచి మంత్రిని రాంపల్లి దాయర ఉపసర్పంచ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు కందాడి శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హోరుగా ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్న సమయంలో ఇలాంటి దిగజారుడు ఆరోపణలు కాంగ్రెస్ నేతలు చేయడం సిగ్గుచేటన్నారు. రాంపల్లిదాయరలో రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ లో ఉపసర్పంచ్ మంత్రి మల్లారెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కందాడి శ్రీకాంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న చామకూర మాల్లారెడ్డి రాంపల్లి దయార గ్రామానికి సొంత నిధులతో సిసి రోడ్లు, మహిళా భవనం, ఇందిరమ్మ కాలనిలో మంచినీటి పైప్ లైన్, ప్రభుత్వం నిధులతో గ్రామపంచాయతీ భవనము, ఎస్సీ కమ్యూనిటీ హాల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు గ్రామానికి చేశారని వాస్తవాలు తెలుసుకుంటే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ టిపిసిసి స్థానిక ఎంపి రేవంత్ రెడ్డి నుండి గ్రామానికి నిధులు తీసుకురాలేని కనీసం అవగాహన లేని గ్రామ కాంగ్రెస్ నాయకులు స్థాయి మరచి మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా వుంటాయని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. మాజీ సర్పంచ్ గంగి మల్లేష్ మాట్లాడుతూ గతంలో కీసర ఎమ్మార్వోకు రెండు కోట్లు లంచం ఇస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడట మే కాకుండా ఏకంగా ఆ తహసీల్దార్‌నే బలి కొన్నారని గనులు మీరని మీ జాతకమంతా యూట్యూబ్లో ఉన్నదనే విషయం మర్చిపోవద్దని హెచ్చరించారు. బీఆర్ఎస్ రాంపల్లి దాయరా గ్రామ శాఖ అధ్యక్షుడు బాలకృష్ణ, శ్రీకాంత్ రెడ్డీ, సాయినాథ్ గౌడ్. గంగిఆంజనేయులు, దిలీప్, సాయిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 27): బీఆర్ఎస్ కొడంగల్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామంలో పార్టీ యువ నాయకుడు టి.సాయిలు ఆధ్వర్యం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్నం నరేందర్ రెడ్డి కృషితోనే గ్రామాలు, తండాల్లో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రజలు మరోసారి ఆశీర్వదించి ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ముఖ్య కూడలల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

● జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎన్నికల పరిశీలకులు.

పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః పరిగి పట్టణంలో జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాల కౌంటింగ్ సందర్భంగా కౌంటింగ్ ముఖ్య కూడలల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఎన్నికల పరిశీలకులు పి.ఆకాష్, ఠాకూర్ తాప, జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డిలతో కలిసి పరిగి మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లోని కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు, సదుపాయాలు, పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు తదితర అంశాలపై ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల్లో టెలిఫోన్, ఫ్యాక్స్ సదుపాయలను త్వరితగతిన ఏర్పాట్లను పూర్తి చేయాలని బిఎస్ఎన్ఎల్ అధికారులకు సూచించారు. నీటి సరఫరా సమృద్ధిగా ఉండేలా టాయిలెట్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పరిగి లోని క్రికెట్ మినీ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. 29 ఉదయం నుండి ఎన్నికల సామాగ్రి పంపిణీ నేపథ్యంలో మంచినీరు, పార్కింగ్ ఏర్పాట్లను చేపట్టాలని అధికారులు సూచించారు. కలెక్టర్ తో పాటు పరిగి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కౌంటింగ్ ఏర్పాట్ల వివరాలను ఎన్నికల పరిశీలకులకు వివరిస్తున్న జిల్లా కలెక్టర్

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారి పట్ల ఎక్సైజ్‌శాఖ ఉక్కుపాదం

● ఈ యేడాది అక్టోబర్ 9 ఎన్నికల కోడ్ అమలు నుండి ఈనెల 26 నాటికి మొత్తంగా 143 కేసుల నమోదు, రూ. 87.47లక్షల విలువైన మధ్యం, ఇతరాల పట్టివేత ● ఒక కారు, 4 బైకులను సీజ్ చేసి 19మందిని బైండోవర్, నలుగురిపై కోడ్ ఉల్లంఘన కేసులు ● ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో కఠినచర్యలు తప్పవు : ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్




మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో అక్రమ మధ్యం, కల్తీకల్లు, నాటుసారా క్రయ, విక్రయాలను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన ఈ యేడాది అక్టో బర్ 9 నుండి ఈనెల 26 నాటికి మొత్తంగా 87లక్షల 47వేల450 రూపాయల విలువ గల మధ్యం, నాటుసారా, కల్తీకల్లు, బెల్లం పానకం, బీర్లు స్వాధీనం చేసుకొని 143 కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈమేరకు ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న గత 49 రోజుల్లో చేపట్టిన చర్యల గురించి సి.ఐ బద్యానాథ్ చౌహాన్ వివరిస్తూ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల పరిధిలో ఆమనగల్లు ఎక్సైజ్ శాఖతో పాటు రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులతో కలిసి పలుచోట్ల సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమంగా మధ్యం తరలింపుకు పాల్పడ్డవారితో పాటు పరిమితికి మించిన మధ్యాన్ని అక్రమంగా నిల్వ వుంచినవారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అక్రమంగా మధ్యం తరలింపుకు పాల్పడుతున్న ఒక కారుతో పాటు మధ్యం, నాటుసారా తరలింపుకు పాల్పడుతున్న 4 బైకులను సీజ్ చేయడం జరిగిందని, అనుమానితులైన 19మందిని ఆయా మండలాల తహసీల్ధార్‌ల ఎదుట బైండోవర్ చేయడంతో పాటు కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డ నలుగురిపై కేసులు నమోదు చేసినట్లుసి.ఐ వివరించారు. ఈనెల 28నుండి 30వ తేది వరకు మధ్యం షాపులు మూసివేయడం జరుగుతుందని, ఎక్కడైనా మధ్యం విక్రయాలు, పంపిణీ జరుగుతున్నట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 8712658742, 9000571671 నంబర్లకు గాని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 18004252523కు గాని సమాచారం ఇవ్వాలని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ కోరారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది విధుల్లో ఉన్నామని, ఎవరైనా ఎన్నికల కమీషన్ ఆదేశాలను ధిక్కరిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రకాశ్ గౌడ్‌ని ఇంటికి పంపించే రోజులొచ్చాయి : తోకల శ్రీనివాస్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లి, డొండుపల్లి, ఊట్పల్లి, దొడ్డి, ఇంద్రానగర్‌లో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూమ్య స్పందన్న రావడం గమనార్హం. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ బైబై అన్న నినాదాలతో మర్మోగింది ప్రజలు అడుగడునా తోకల శ్రీనివాస్ రెడ్డికి నిరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు... రాజేంద్రనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యేగా ప్రకాశ్ గౌడ్‌ని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైదన్నారు అందుకు ప్రజల ఉత్సాహ చూస్తుంటే ప్రతిపక్షాలకు నిద్ర పట్టదన్నారు. నేను మాటిస్తే వెనక్కి పోయో ప్రసక్తే లేదు నామాటనే నామనిఫోస్టో అన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలపై ప్రజలకు వివరిస్తు అందులో ఎన్ని పూర్తిస్థాయిలో అమలు చేశారో తెలపాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు దౌర్జ్యాలు రాజ్మేలుతున్నాయి అందుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారన్నారు. పేదలకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణి చేస్తామని ప్రజలను మోసం చేశారన్నారు. ఈ అరాచక పాలకు చరమ గీతం పాడి నిజాయతీగల బీజేపీని గెలిపించుకుంవదామన్నారు అందుకు మీ తమ్ముడు తోకల శ్రీనివాస్‌రెడ్డిని బీజేపీ కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# జోరుగా కాంగ్రెస్ ప్రచారం

★ గల్లి గల్లి నా కాంగ్రెస్ హవా..



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః తెలంగాణ శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది ప్రచారంలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మోమిన్ పేట్ మండల పరిధిలోని అమ్రాది కుర్దు కాస్లాబాద్ గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలు తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిమానం చూస్తుంటే కాంగ్రెస్ తెలంగాణలో జెండా ఎగరవేయడం ఖాయమన్నారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు దేవుని సాక్షిగా అమలు చేసి పేదరికం నుండి విముక్తి చేస్తామని చెప్పారు ప్రతి ఒక్కరు కేసీ ఆర్.ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతొ గెలిపించి ఆశీర్వ దించాలని అన్నారు కెసిఆర్ మాయమాటలు చిత్తు పథకాలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్ యాదవ్, నాయకులు మహేందర్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేందర్, సిరాజుద్దీన్, గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ఈర్లం అంజయ్య, బాలరాజ్, నరసింహారెడ్డి, ప్రేమానందం శేఖర్, నాగన్న, పిఎసిఎస్ మేకవరం పల్లి ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, సంగమేష్, వేమారెడ్డి, నయీమ్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యాలయం వద్ద

# ఉద్రిక్తత

● బీఆర్ఎస్ నేతలు కార్యాలయం నుంచి ఇతర ప్రాంతాలకు కార్లలో డబ్బులు తరలిస్తున్నారనే సమాచారంతో అక్కడికి భారీగా చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు ● కార్యాలయం లైట్లు బంద్ చేసి డబ్బులు పరారీ చేశారని కాంగ్రెస్ నేతల ఆరోపణాలు ● బీఆర్ఎస్,కాంగ్రెస్ నేతల మధ్య తీవ్ర వాగ్వదం ● సంఘటన స్థలానికి చేరుకుని ఇరూ వర్గాలను చెదరగొట్టిన పోలీసులు ● పార్టీ కార్యాలయానికి చేరుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌ను తీవ్ర స్థాయిలో మాటాలతో విరుచుకుపడ్డా కిషన్ నాయక్,ఆయన కుమారుడు



పోలీసులతో వాగ్వాదానికి దిగుతున్న కాంగ్రెస్ నేతలు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్27)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద సోమవారం రాత్రి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకోన్నాయి. పార్టీ కార్యాలయం కేంద్రంగా బీఆర్ఎస్ నాయకులు డబ్బులను కార్లలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే సమాచారంతో కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టారు. కార్యాలయంలో,అక్కడ ఉన్న కార్లలో కాంగ్రెస్ నేతలు ఎంత వెతికిన డబ్బులు దొరకలేదు.తమ వస్తున్న సమాచారం తెలుసుకుని బీఆర్ఎస్ నేతలు కార్యాలయంలో లైట్లు బంద్ చేసి డబ్బులను పరారీ చేసినట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని డబ్బుల పంపిణీని అడ్డుకునేందుకు వెళ్లిన కాంగ్రెస్ నేతలు,అక్కడే ఉన్న బీఆర్ఎస్ నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకోంది.విషయం తెలుసుకున్న వికారాబాద్ పోలీసులు అక్కడికి చేరుకుని ఇరూ పార్టీల నేతలను చెదరగొట్టారు.బీఆర్ఎస్ కార్యాలయం నుంచి కాంగ్రెస్ నేతలను పంపించారు.కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు.విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి ,ఎమ్మెల్యే ఆనంద్‌పై మాజీ పిఎసిఎస్ చైర్మెన్ కిషన్ నాయక్,ఆయన కుమారుడు తీవ్ర స్థాయిలో మాటాలతో విరుచుకుపడ్డారు.నీవు చేసిన అభివృద్ధి చూపించి గెలవాలని,డబ్బులతో కాదని ఎమ్మెల్యే ఆనంద్‌ను విమర్శించారు.



ఘర్షణ పడుతున్న ఇరూ పార్టీల నాయకులు.

# అందెల శ్రీరాములుకు మద్ధతుగా యువకులు బైక్ ర్యాలీ



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 27): మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మద్దతుగా జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీర్పేట్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే స్థానికంగా ఉండే రోడ్లు, డ్రైనేజీని బాగు చేస్తామన్నారు. ఇంటి ట్యాక్సలు, నల్లా బిల్లులను సగం తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హమీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానన్న ఆయన.. బీజేపీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహా, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటమిని అంగీకరించిన మల్లారెడ్డి

**● డబ్బే ప్రత్యామ్నాయంగా మేడ్చల్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బు పంపిణీ ● మల్లా రెడ్డి దోచిన డబ్బును తీసుకొని చేయి గుర్తుకు ఓటు వేసి తగిన గుణపాఠం చెప్పాలి ● ఎన్నికల అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం...! ● ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా ... చర్యలు శూన్యం ● కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గం లో ఓటమి అంగీకరించి విచ్చలవిడిగా పార్టీ కార్యకర్తలతో డబ్బు పంపిణీ చేస్తున్నారని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు.సోమవారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఫీర్జాది గూడ కార్పొరేషన్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ...మంత్రి మల్లారెడ్డి అధికారులను అడ్డం పెట్టుకొని ఓటర్‌కు 5 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయల వరకు డబ్బు పంపిణీ చేస్తున్నారని అన్నారు.మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో జవహర్ నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ,ఘట్కేసర్, గుండ్ల పోచం పల్లి ఇలా అన్ని మండలాలలో పంపిణీ చేస్తున్నారన్నారు.నిన్న మొన్న ఎన్నికల నియమావళి కి విరుద్ధంగా సమావేశాలు ఏర్పాటు చేయించి డబ్బు పంపినీ, కొరకు ప్రణాళిక చేసి నేరుగా ఇంటిన్టికి దర్జాగా పంపిణీ చేస్తున్నారని అన్నారు.చారాన వడ్డీ మాఫీ చేయలేదు కానీ సిగ్గు లేకుండా డ్వాక్రా మహిళ లకూ ఒక వెయ్యి రూపాయల డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపణ చేశారు. మేడ్చల్ రిటర్నింగ్ ఆఫీసర్ కి,ఎన్నికల అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందన లేదని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ఈ విషయం లో ఎప్పటికప్పుడు పరిశీలించి కఠిన చర్యలు తీసుకొని, ఈ అవినీతి మల్లారెడ్డి పై ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై చర్యలు చేపట్టాలని కోరారు.

**ఎన్నికలలో దోపిడీ చేసిన సొమ్ము పంచుడు తప్ప - అభివృద్ధి ఏమి లేదు...!**

మంత్రి మల్లారెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో దోపిడీ చేసింది పంచుడు తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదని అన్నారు. అభివృద్ధి విషయంలో ఏ గ్రామానికి, కాలనీల కు నిధులు తేలేదని, ఆయా ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ దోపిడీ చేసి వందల ఎకరాల భూములు,అక్రమ లేఔట్ లలో లంచాలు తప్ప మల్లా రెడ్డి చేసింది శూన్యం అని పేర్కొన్నారు.తన వందల ఎకరాల్లో ఉన్న కాలేజీ ని యూనివర్సిటీ చేసుకున్నాడని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను కూడా సరిగ్గా అమలు చేయలేని దద్దమ్మ అని, విద్యార్థులకు ఫీజ్ రీఎంబర్స్ ఎగ్గొట్టి,ఎన్నో ఇంజినీరింగ్ కాలేజీలు మూత బడడానికి కారణం అయ్యారని, విద్యనందించ డంలో విఫలం అయ్యారని దుయ్య బట్టారు. ఈ ప్రభుత్వం పేదలకు వైద్యం అందించడం లో నాటి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ సేవలని అమలు చేయకుండా సొంత దవాఖాన,కలశాలని యూనివర్సిటీ చేసుకున్న పెద్ద దొంగ అని పేర్కొన్నారు. ఉద్యోగాల కు నోటిపికేషన్ లు వేయకుండా యువతకు ఉద్యోగాలు అందించడంలో ఈ ప్రభుత్వం విఫలం అయిందని పేర్కొంటూ... వాటి న్నన్నింటిని ప్రక్కన పెట్టి అమలు చేయని సంక్షేమ పథకాలు చెపుతూ...పగలు రాత్రి నేడు డబ్బులు పంచె డబుల్ బాజీ, ఈ దోపిడీ మల్లారెడ్డి అని వజ్రేష్ యాదవ్ ఆరోపించారు.

**ఎన్నికల అధికారులు విఫలం :**

ఎన్నికల అధికారులు డబ్బు పంపిణీ లో నిఘా పెట్టి అదుపు చేయడం లో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు.సి - విజిల్ ద్వారా కానీ నేరుగా కానీ పిర్యాదు లు చేస్తే మూడు నాల్గు గంటలకు వస్తున్నారని,అలాగే పిర్యాదు చేసిన వారి పేర్లు,వివరాలు గోప్యన్గా ఉంచాల్సిన దానిని కూడా ఎన్నికల నియమావళి కి విరుధంగా, అధికారులు దొంగకు తాళం చెవి ఇచ్చినట్లు డబ్బు పంపిణీ చేసే వారికి సమాచారం ఇస్తున్నారని పేర్కోన్నారు. ఇది పూర్తిగా ప్రజా స్వామ్యనికి విరుద్ధం అని అన్నారు.ఎన్నికల అనంతరం అధికారం లోకి వచ్చిన వెంటనే అధికార దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.

**మేడ్చల్ నియోజక ప్రజలు విజ్ఞులు** మేడ్చల్ ప్రజలు విజ్ఞులని ... మంత్రి మల్లారెడ్డి ని గత పది సంవత్సరాల నుంచి చూస్తున్నారని ఆయన రాజకీయ సేవలని వ్యాపారం చేస్తున్నారని ఆయన దగ్గరకు ఎవరు పోయిన దొంగ పనులకు - అక్రమ వ్యాపారాలకు తప్ప మా ఊరికి ఇది కావాలి అది కావాలి అని పోయిన దాఖలాలు లేవని,సాయం కోసం పోతే ఫొటోలు దిగి పొండని,వ్యాపారానికి పోతే ఇంట్లోకి పద అని అంటరాని, స్వయంగా చూసిన కార్యకర్తలే చెబుతు న్నారని అన్నారు.ఇలాంటి దొంగ డబుల్ బాజీ మంత్రిని ఇంటికి పంపాలని పేర్కొన్నారు. ఈ నెల 30 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చేయి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించి,మల్లారెడ్డి కి తగిన బుద్ధి చేప్పాలని మేడ్చల్ అసెంబ్లీ ప్రజలను వజ్రేష్ యాదవ్ కోరారు.

# జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలి

**● జిల్లాలో నేటి సాయంత్రం నుంచి 144 సెక్షన్ అమలు ● నేడు సాయంత్రం 5 గంటల తర్వాత ప్రచారాలు బంద్ చేయాలి ● విలేకర్ల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి. నారాయణరెడ్డి ● ఎన్నికలకు 2500 మంది పోలీసులతో బందోభస్తు ● జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్27)ఃవికారాబాద్ జిల్లాలో ఈ నెల 30వ తేదిన జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఆయన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్పీ కోటిరెడ్డితో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు(మంగళవారం) సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారం ముగుస్తుందని, ఆయా పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని సాయంత్రం 5 గంటల తర్వాత చేయరాదని సూచించారు. జిల్లాలో 1133 పోలింగ్ బూతులకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సామాగ్రిని 29 సాయంత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఐడీ కార్డులను ఇవ్వడంతో పాటు పోలింగ్ సామాగ్రిని ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 125 శాతం ఈవీఎం లు అందుబాటులో ఉంచడం జరిగిందని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం యంత్రాలు కొత్త వాటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంలు ఏవైన మొరాయించినట్లైతో కేవలం 15 నిమిషాల వ్యవధిలో పరిష్కరించే దిశగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. మాక్ పోలింగ్ 30 వ తేదీ ఉదయం 5.30 గంటలకు ప్రారంభం అవుతుందని, 50 ఓట్లు వేసి ఈవీఎం యంత్రాలను చెక్ చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం మాక్ పోలింగ్ ఫలితాలను అన్నింటిని డిలీట్ చేసి ఉదయం 7 గంటలకు నిజమైన పోలింగ్ ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని ఓటర్లకు 95 శాతం ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఓటరుకు స్లిప్పులతో పాటు ఓటర్ గైడ్, సి విజిల్ యాస్క్‌కు సంబంధించి కర పత్రాలను ఇచ్చినట్లు తెలిపారు.పోలింగ్ బూతులోకి ఓటు వేసేందుకు వచ్చే ఓటరు మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ధరించి రాకూడదని సూచించారు. ఓటరు స్లిఫ్‌తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి పాసుబుక్, బ్యాంకు పాస్‌బుక్,డ్రైవింగ్ లైసెన్సు వంటి 13 రకాల ఐడీ ప్రూఫ్ లకు సంబంధించి ఏదైన ఒక కార్డు చూపించి ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గాల వారిగా ఫ్లైయింగ్ స్కాడ్ సంఖ్యను రెండింతలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 29, 30 తేదీలలో పేపర్లు,టివిల్లో ప్రకటనలు ఇవ్వదలిచిన అభ్యర్థులు ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో డిబేట్స్, చర్చలు, ఇంటర్వ్యూలు చేయరాదని, గెలుపు, ఓటమిలపై విశ్లేషణాత్మక కథనాలు సైతం నిషేధం విధించినట్లు తెలిపారు. పోలింగ్ రోజు అభ్యర్థులు, రాజకీయ పార్టీల వారు ఓటర్లను తరలించరాదని, వికలాంగులు, వృద్ధుల కోసం పోలింగ్ స్టేషన్ పరిధిలో వాహనాలను సైతం సిద్ధంగా ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ఏవైన ఇబ్బందులు తలెత్తితే 1950 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతూ....జిల్లాలో 28 సాయంత్రం 5 గంటల నుంచి 30 తేదీ వరకు 72 గంటల పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 2,500 మంది పోలీసు సిబ్బంది. ఎన్నికల విధుల్లో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. 84 రూట్లను తాము ఎంపిక చేసుకోవడం జరిగిందని, ప్రతి రూట్లో పోలీసు అధికారితో పాటు ఆర పోలీసులు, సెంట్రల్ ఫోర్స్, సీఆర్పీఎఫ్ పోలీసు సిబ్బంది ఉంటారని అన్నారు. ఇప్పటికే 6 కంపెనీల పోలీసు బలగాలు వచ్చాయని, మరో 6 కంపెనీల బలగాలు రానున్నట్లు తెలిపారు. తమ వద్ద వెయ్యి మంది పోలీసు సిబ్బంది ఉండగా, మరో వెయ్యి సిబ్బంది రానున్నారని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఇప్పటి వరకు 4.15 కోట్ల నగదు, 4 వేల లీటర్ల లిక్కర్, 45 తులాల బంగారు ఆభరణాలు సీజ్ చేసినట్లు వివరించారు. మంగళవారం సాయంత్ర 5 గంటల తర్వాత ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన స్థానికేతరులు ఇక్కడి నుంచి వెళ్ళిపోవాల్సి ఉంటుందని. ఇందులో భాగంగా లాడ్జిలు, హోటళ్లలో తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికలు ముందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## మేడ్చల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**● వజ్రేష్ యాదవ్‌కి మద్దతు తెలిపిన శ్రమ జీవి పార్టీ, భరోసా పార్టీ ● స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థులు**



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః మేడ్చల్ నియోజకవర్గం నుంచీ బరిలోకి దిగిన శ్రమజీవి పార్టీ నుంచీ బోయిన్ దుర్గా ప్రసాద్ యాదవ్,భరోసా పార్టీ నుంచీ సి ఏసయ్య,స్వతంత్ర అభ్యర్థులు కంది వెంకటాచారి,ఎస్ అనిల్ కుమార్... మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దత్తు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని ప్రజలంతా మార్పు కొరుకుంటున్నారని తప్పకుండ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.

## చెల్లాపూర్‌లో బిఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో బిఆర్‌ఎస్ కొడంగల్ నియోజకవర్గం అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి కి మరీ ఒక్కసారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు బిఆర్‌ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియ జేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్ మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ పకిరప్ప రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేశం ఉప సర్పంచ్ హన్మప్ప బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు,నర్సింలు బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్ ఏబీఎన్ హనుమంతు బిఆర్‌ఎస్ గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు గోవర్ధన్ సిద్దూ దాసరి చిన్న రాములు కె బాలప్ప బీఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కెసిఆర్‌తోనే సాధ్యమవుతుంది

**★ జింకల నరేష్**



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వంకే దక్కుతుందని బీఆర్‌ఎస్ పార్టీ డబిల్ పూర్ గ్రామ అధ్యక్షులు జింకల నరేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం 'సూర్య ప్రతినిధి'తో మాటాడుతూ రాష్ట్రంలోని గడప గడపకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ అందుతు న్నాయని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని బిఆర్‌ఎస్ పార్టీ ప్రజల సంక్షేమ పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎన్నికలలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బిజెపిలు కొత్త ఎత్తుగడలు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వంపై అన్ని అసత్య ఆరోపణలే చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అంటూ చేస్తున్న అబద్దపు హామీలను నమ్మితే మోస పోతామని, జాగ్రత్తగా ఉండాలని గ్రామ, మండల ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమం త్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, శివాజీ, తలారి రాము, ప్రవీణ్, రాకేష్, సుమిత్, బలరాం చారీ, నవీన్, చింటులతో పలువురు యువకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో పట్టుబడిన అక్రమ మద్యం

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబరు 27):
కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం చంద్రకల్ చెక్‌పోస్టు దగ్గర సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గోవా నుంచి నాన్ డ్యూటీ పేయిడ్ లిక్కర్ (3.93) లీటర్ల మద్యాన్ని కారులో తరలిస్తుండగా పట్టుబడినట్లు ఎక్సైజ్ సర్కిల్ సీఐ సైదులు తెలిపారు. ఈ సంఘటనపై కొడంగల్ ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదుతో కారును సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రావుల్‌పల్లి చెక్‌పోస్టు సీఐ ఆర్.వెంకటేశ్వర్లు, పోలీసు ఎస్సై గోపాల్, ఏఎస్సై రాజు, ఎస్ఎస్‌టీ, ఎస్ఎస్‌బీ టీం సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు సౌభాగ్యలక్ష్మితో ప్రతి నెల రూ.3వేలు

**-కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6గ్యారంటిలు అమలు -పామెన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) ః కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకంతో ప్రతి నెల రూ.3వేలు అందిస్తామని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీం భరత్ తరపున మల్కాపూర్ గ్రామంలో సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, ఇబ్రహీంపల్లి గ్రామంలో డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఒకే విడత రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 6గ్యారంటిలను పక్కా అమలు చేస్తామని తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కష్టాలు పడ్డా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉండడంతో పాటు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పామెన భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు,నియోజకవర్గం మైనార్టీ ప్రధాన కార్యదర్శి చాన్‌పాషా, నాయకులు బక్కారెడ్డి యాదిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రఫీక్ తదితరులు ఉన్నారు.

# కార్తీకం.. కమనీయం.. ఆరుట్ల బుగ్గజాతర

**- మొదటి రోజు పెద్ద ఎత్తున్న తరలివచ్చిన భక్తులు -15 రోజుల పాటు కొనసాగనున్న జాతర ఉత్సవాలు -ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి**





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : కొందరికి కాశీ వెళ్లాలని కోరిక ఉంటుంది. మరికొందరికి తిరుమల వెళ్లాలని కోరిక ఉంటుంది. ఇంకొందరికి యాదాద్రి వెళ్లాలని కోరిక ఉంటుంది. ఇవేవి వెళ్లలేని వాళ్లు, ఇవ్వన్నీ వెళ్లిన వాళ్లు దర్శించదగ్గ క్షేత్రం ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం అంటారు. స్థానికులు బుగ్గజాతరగా పిలుచుకునే ఈ ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభమై భక్తుల సందోహంతో.. ఓం నామస్మరణలతో మార్మోగుతున్నది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. స్వామి వారి సన్నిదిలో పుణ్యస్నానాలు ఆచరించి, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి నుంచి అమావాస్య వరకు 15 రోజులు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. సీఐ కాశీ విశ్వనాథ్, ఎస్ఐ రవి నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం...

**–బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం....**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) ః చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని దుద్దాగు గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్షులు గూడెం సత్తయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో దుద్దాగు గ్రామస్థులు పెద్దగూడెపు యాదయ్య, గూడెం రాములు, బీమయ్య, గూడెం ప్రసాద్, కె.అనిల్, ఎండీ వాజీర్, కూరకుల లక్ష్మయ్య, దొండ్ల రాజు, కౌకుంట్ల అనిల్, సింగప్పగూడ బాలరాజులు బీజేపీ అభ్యర్థి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన బీఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన ఎగరవేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయాలేదని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఆ ఊసె ఎత్తలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇల్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టి యువకులు



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మణికొండ మున్సిపల్‌లోని పాషాకాలనీ, కిజ్రా కాలనీ, కులీకుతుబ్‌షా కాలనీ, హ్యాపీ హోమ్స్ కాలనీల నుండి మైనార్టి యువకులు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా వారిని మాజీ ఎంపిపి తలారి మల్లేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి కండువాలతో స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలు డిల్లీ పార్టీలు అని వారి పథకాలు మంజూరు అయ్యేది లేదు, పోయేది లేదని మాయా మాటలను నమ్మితే ఇబ్బందులు పడుతామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు బీఆర్ఎస్ పార్టీని స్వచ్ఛందంగా కోరుకుంటున్నారు – బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : ప్రజలు బీఆర్ఎస్ పార్టీని స్వచ్ఛం దంగా కోరు కుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం నార్సింగి మున్సి పాలిటీలోని వట్టినా గులపల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, ఈ ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు విష్ణువర్ధన్, గ్రామ అధ్యక్షులు పర్వేద రాజు, ఉపాధ్యక్షుడు బక్కని సాయికుమార్, ఈ.రాజు, రఘు, బెంజిమెన్, దార రాజు తదితరులు పాల్గొన్నారు.

### బీజేఎంసీలో బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ ఖాయం : నిఖిలా సంగారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పో రేషన్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీ రావడం ఖాయమని కార్పొ రేటర్ ప్రతినిధి నిఖిలా సంగారెడ్డి అన్నారు. సోమ వారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌ను ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిఖిలా సంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని విశేషంగా ఆదరిస్తున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల ఓటమి ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 17): మండ లంలోని కొత్తగూడ, దావూద్‌గూడ తండా గ్రామాలలో ఎన్నికల పరిశీ లకులు ఎస్. రామ్‌కుమార్ సోమవారం పోలింగ్ కేద్రాలను పరిశీలించారు. ఓటర్ స్లిప్‌లు పంపిణీ కార్యక్రమం ఎలా జరిగిందో తెలుసుకున్నారు. కొందరి ఇళ్లలోకి వెళ్లి స్లిప్‌లు అందాయా లేదా అపి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్డు, తదితరులు సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ సజావుగా జరగడానికి కావల్సిన సదుపాయాలు కల్పిస్తామన్నారు. వారి వెంట తాహసీల్దార్ గోపాల్, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః బిఆర్ ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని రూపారెడ్డి అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మనికొండ మున్సిపల్‌లోని పలు కాలనీలలో వోటర్ స్లిప్ పంచుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి మాయా మాటలు నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్కరు కారు గుర్తుకె ఓటు వేసి గెలపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ప్రకాశ్‌గౌడ్‌ని అత్యధిక మోజార్టితో గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయి

- కాంగ్రెస్‌ను నమ్మొద్దు... సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైన కర్ణాటక ప్రభుత్వం
- బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి
- ఎన్నికల్లో హస్తం పార్టీని తరిమి కొట్టండి
- తాండూరు ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి



మాట్లాడుతున్న రోహిత్ రెడ్డి.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్27)ః బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయని తాండూరు ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ గోసపడతామని, కారు గుర్తుకు ఓటేసి సంక్షేమాన్ని కాపాడుకుందామని తెలిపారు. సోమవారం తాండూరు మండలం గౌతాపూర్,చెంగోల్, చింతపట్నం,పర్వాతపూర్,సంకిరెడ్డిపల్లి గ్రామాలలో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో బీఆర్ఎస్ సర్కారు ప్రతి ఆడబిడ్డను సొంత బిడ్డలాగ చూసుకుందన్నారు. ఫించన్లు అందిస్తూ వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలను ఆదుకుంటుందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందిస్తుందన్నారు.

రైతు చనిపోతే కుటుంబం రోడ్డు పాలు కావొద్దని రూ. 5 లక్షల రైతు బీమా



మళ్లీ గెలుపు బిడ్డా



రోహిత్ రెడ్డికి మేక పిల్లను అందజేస్తున్న కురుమలు.

అందించి ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్ కు దక్కిందన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ సహకారంతో తాండూరు బిడ్డగా నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. గతంలో ఎవ్వరి చేయని విధంగా సాధించిన రూ. 1680 కోట్లలో ప్రతి గ్రామానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అడగకపోయిన ప్రగతిని చేసి చూపించామన్నారు. అలాంటి పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఆగమవుతామన్నారు. మన పథకాలన్నీ కట్ అవుతాయన్నారు. దీంతో మళ్లీ పదేండ్ల వెనుకుబాటుకు గురవుతామన్నారు.

ఎన్నికల్లో హస్తం పార్టీని తరిమి కొట్టాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మూడో సారి, ఎమ్మెల్యేగా తనకు రెండో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బి.విజయ్ కుమార్ అలియాస్ పరశురాం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీలఫోరం అధ్యక్షులు గౌతపూర్ ఎంపీటీసీ పటేల్ నరేందర్ రెడ్డి అలియస్ సాయి రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్, జడ్పిటిసి గౌరీ మంజుల వెంకటేష్, చెంగోల్ గ్రామసర్పంచ్ మల్లేశ్వరి శేఖర్ గౌడ్, వేణు గౌడ్, రాకేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ విమలమ్మ, తర్వాత పూర్ సర్పంచ్ లాల్ రెడ్డి, వీరారెడ్డి, సంకి రెడ్డి పల్లి సర్పంచ్ అమృత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్, రామ్ లింగారెడ్డి, వీరేందర్ రెడ్డి, రాకేష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ సి గౌడ్,బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న జనం.

# ఎన్నికల నిర్వహణకు

## అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నారు

- అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతున్నాయి
- రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రావు వెల్లడి




అధికారులతో సమీక్ష సమావేశం జరుపుతున్న రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రావు.

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః తాండూరు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు(056)సర్వం సిద్ధంగా ఉన్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.శ్రీనివాస్ రావు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సోమవారం నాడు వివిధ శాఖలకు చెందిన సెక్టార్ అధికారులతో తాండూరులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని అన్ని రకాలుగా ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. రేపు 29వ తేదీ ఉదయం నుంచి పోలింగ్ సిబ్బంది ఈవీఎం యంత్రాలను,మరియు ఎన్నికల సామగ్రిని పట్టణం లోని సెయింట్ మర్క్స్ ఇంటర్నేషనల్ పాఠశాల యందు గలా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి వివిధ పోలింగ్ స్టేషన్లకు తరలించనున్నట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గం లోని రెండు వందల అరవై తొమ్మిది పోలింగ్ స్టేషన్ లకు ఎన్నికల సామగ్రి రేపు ఐదు గంటల లోపు పూర్తి స్థాయిలో చేరవేస్తాం అని ఆయన అన్నారు. మరుసటిరోజు 30వ తేదీ నాడు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు శాసనసభ కు పోటీ చేస్తున్న అధ్యార్థులందరు రేపు సాయంత్రం ఐదు గంటల లోపే ప్రచారం ముగించాలని,ఆ తర్వాత ప్రచారం చేస్తే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ప్రతిఒక్కరు సి.విషన్ యాప్‌ను ఉపయోగించి ఫిర్యాదు చేస్తే వంద నిమిషాల్లోపు తగిన చర్యలు ఉంటాయని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

# 6 గ్యారంటీ పథకాలతో ఇంటింటి ప్రచారం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్‌రెడ్డిని గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(నవంబర్27)ః కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతుంది. మండల పరిధిలోని గౌతపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం గోపనపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, పటేల్ రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 9న ఏర్పడుతున్న సందర్భంగా ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలపై మొదటి సంతకం చేయనున్నట్లు తెలిపారు. సకల జనులు సుఖసంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యాని మనోహర్‌రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి బలపర్చాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క పథకంను కూడా సక్రమంగా కొనసాగించడం లేదని పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు, వితంతులకు ఒక్కటి తారీకు పింఛన్ అందేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆసరా పింఛన్ వితంతువు పెన్షన్ సరైన సమయంలో అందడం లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా తొమ్మిది సంవత్సరాలలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు , సీనియర్ నాయకులు పటేల్ రామచంద్రారెడ్డి,మల్ రెడ్డి,కొంపల్లి శ్రీనివాస్,మల్లేశం,రాస్నం వెంకట్ రెడ్డి ,జన్నే రాములు,కొంపల్లి వెంకట్ ప్రసాద్,బాలప్పోల్ల శ్రీనివాస్, కొంపల్లి వెంకటేష్ కొంపల్లి శ్రీనివాస్, కొంపల్లి ప్రవీణ్ కుమార్, బి శ్రీనివాస్, బి వినయ్ కుమార్, బి అజయ్ కుమార్, రాసున్నం వెంకట్ రెడ్డి, రాసున్నం మల్ రెడ్డి, కొంపల్లి మల్లేశం, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదు

- ఎన్నికల్లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని మరోసారి గెలిపించండి
- తాండూరు, బషీరాబాద్ ప్రచారంలో రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి



తాండూరు పట్టణంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఆర్తిరెడ్డి.

తాండూరు/బషీరాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్27)ః రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదని, సంక్షేమాన్ని అందించే బీఆర్ఎస్ పార్టీనే ఆదరించాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాండూరు పట్టణంలోని 13వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపు కోసం, ప్రచారం నిర్వహించారు. అదే విధంగా బషీరాబాద్ మండలంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్తి రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సాధించిన కరపత్రాలను పంచి పెట్టారు. ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ హామిలకు గ్యారెంటీ లేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సహకారంతో తాండూరు. అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రోహిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు సంగీత ఠాకూర్, కౌన్సిలర్ విజయాదేవి, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సూర్య
మంగళవారం
28 నవంబర్ 2023

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

▶▶ బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యలో 30%, లిక్కర్‌లో 1 స్థానంలో ఉంది ▶▶ తలకొండపల్లి మండల సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి

▶▶ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బొల్ల యాదగిరితో పాటు వందమందికి పైగా కాంగ్రెస్‌లో చేరిక

▶▶ కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరుతిసుకోస్తా ▶▶ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 27): ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమనీ కల్వకుర్తిలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎర్పాటు చేసుకుందామనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రము తో పాటు మండల పరిధిలోని నింగారావుపల్లి, సూర్య నాయక్ తాండ, హర్యనాయక్ తాండా, లక్ష్మి తాండాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ నవంబర్ 30న చేతి గుర్తుకు అత్యధిక ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. తలకొండపల్లి మండల ప్రజలు కసిరెడ్డి నారాయణరెడ్డికి పూలతో ఘనంగా స్వాగతం పలుకుతూ గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా తలకొండపల్లి మండల సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ముదిరాజ్ సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షుడు బొల్ల యాదగిరితో పాటు ఆయా గ్రామాల నుండి వంద మందికి పైగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రములో అరాచకాలు, అన్యాయాలు దోపిడీ వ్యవస్థ ఏర్పడిందని అది సహించలేక కాంగ్రెస్‌లో చేరినట్లు సింగిల్ వింటే చైర్మన్ గట్ల కేశవరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి అభివృద్ధి కసిరెడ్డితో సాధ్యం అవుతుందని అభివృద్ధికి చిరునామా కసిరెడ్డి నారాయణరెడ్డి అని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోళ్ల యాదగిరి తెలియజేశారు. ఆయ గ్రామాల ప్రజలు ఎర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువతకు అన్యాయం జరిగిందని, ఉద్యోగాల పేరుతో నట్టేట ముంచిందని, నిరుద్యోగులుగా మిగిలిన యువతకు కాంగ్రెస్ భరోసా కల్పిస్తుందన్నారు. ప్రతి గ్రామ గ్రామాన, పల్లె పల్లెనా, కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారనీ, ఇదే స్పూర్తితో నవంబర్ 30న చేతి గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తే కల్వకుర్తిని అభివృద్ధి పథకంలో నడిపిస్తానని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలియజేశారు. కల్వకుర్తి ప్రాంత ప్రతి ఎకరాకు సాగునీరు తిసుకోస్తాననీ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతానీ ఆయన పెర్కొన్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని, కాంగ్రెస్ గెలిస్తే కల్వకుర్తిని అభివృద్ధి చేసి చూపిస్తానని, యువత భవిష్యత్తు బాగుండడం కోసం కృషి చేస్తానని మండల ప్రజలతోపాటు, ఆర్కపల్లి గ్రామస్తులకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు





మోహన్ రెడ్డి, అంజయ్య గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకోరి ప్రభాకర్ రెడ్డి, కసిరెడ్డి మాధవిరెడ్డి, మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్, అర్జున్ రెడ్డి, కేశవరెడ్డి, రవీందర్ యాదవ్, అజీమ్, బోల యాదగిరి, సర్పంచ్ ఎల్లమ్మ, డిగ్రీ కృష్ణ, హనుమ నాయక్, తిరుపతి, యాదయ్య, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ఆధరణతో 15వేల ఓట్ల మెజార్టీతో వీర్లపల్లి గెలుపు ఖాయం

– కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్‌రెడ్డి



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): షాద్‌నగర్ సమగ్రాభివృద్దే ధ్యేయంగా పదవులతో నిమిత్తం లేకుండా పనిచేస్తూ ప్రజాభిమానం చూరగొన్న కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు ఈ ఎన్నికల్లో అన్నివర్గాల ప్రజల ఆధరాభిమానాలు చేకూరి 15వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని కొత్తూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వీర్లపల్లి విజయాన్ని ముందే గుర్తించిన బిఆర్ఎస్ కాంగ్రెస్‌పై విషప్రచారాలకు తెరలేపినా ప్రజలు వాటిని విశ్వసించేస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండల కేంద్రంలో శేఖర్‌రెడ్డి సోమవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలంతా నియంత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీని అందించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారు

★ టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు, టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని బోడకొండలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇస్తే మన రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకొని మనల్ని మోసం చేసిందన్నారు. ఇకనైనా మోసపూరితమైన వాగ్దానాలు చేసే నాయకుల్ని నమ్మవద్దని, తెలంగాణ స్వరాష్ట్ర కలను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క సారి అవకాశం ఇవ్వండని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, టేకుల కమలాకర్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య, వైద్యంతోనే పేదల అభివృద్ధి సాధ్యం

▶▶ ఉచిత హామీలతో యువతను పక్కదారి పట్టిస్తున్నారు ▶▶ అది ప్రజాస్వామ్యానికే ప్రమాదం

▶▶ ఓటరు నైతిక హక్కుపై డబ్బు, ప్రలోభాలతో అనైతిక దాడిఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి హేమ జిల్లోజు



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):రాజకీయపార్టీల్లో సైద్ధాంతిక ఆచరణ విధానం లోపించడం ప్రజాస్వామ్యానికే ప్రమాదమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆమ్ ఆద్మీ పార్టీ బలపరిచిన అభ్యర్థి హేమ జిల్లోజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉప్పరపల్లి పరమారెడ్డి హిల్స్ లోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హేమ జిల్లోజు మాట్లాడుతూ...ఎన్నికల్లో డబ్బు ఎరచూపి, పౌరుల హక్కులపై పార్టీలు దాడి చేయడం దుర్మార్గమన్నారు. పార్టీలిచ్చే పోటీవాగ్దానాలు వేలం పాటలను తలపిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. సంక్షేమంపేదవాడి అభ్యున్నతికి వెన్నుపూసలాంటిదని చెప్పారు. మితిమిరిన హామీలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనే కుదేలు చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం తప్ప ప్రజాభివృద్ధికి కోసం ఎవరూ పాటుపడడం లేదని, ఉచిత హామీలతో యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారని ఆరోపించారు. అన్ని రంగాలలో అభివృద్ధి పొందాలంటే ప్రతి పేదవాడికి కావలసింది ఉచిత విద్య,వైద్యం అందిస్తే యువత సక్రమ మార్గాలను అలవర్చుకొని తమ బంగారు భవిష్యత్తుకు మార్గం వేసుకుంటారని తెలిపారు . తనకు ఇతర పార్టీల నుండి పిలుపులు వచ్చిన పార్టీ మారే ప్రసక్తే లేదని,తను సినిమా రంగం నుండే వచ్చానని డబ్బు సంపాదించడం కోసం రాజకీయంలోకి రాలేదని సూచించారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఉచిత విద్య, వైద్యం,కరెంటు,మంచినీరు,బస్సు ప్రయాణం యువతకు ఉద్యోగ అవకాశాలు మేనిఫెస్టోలో పొందుపరచామని తెలియజేశారు. మంచి భవిష్యత్తు నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి హేమ జిల్లోజు హెల్మెట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్, బాబురావు పటేల్, దీడ్డి సుధాకర్, బుర్ర లాల్ గౌడ్, ప్రణయ్, శ్రీకాంత్, యమునా గౌడ్ విష్ణు ప్రియ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలి

★జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 27):మన ప్రాంతాన్ని అనేక రంగాలలో అభివృద్ధి చేసిన మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కోరారు. సబితమ్మ గెలుపును కాంక్షిస్తూ సోమవారం మండల కేంద్రంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ తెలంగాణలో భవిషత్ తరాలకు అనుగుణంగా అభివృద్ధి చేశారని, మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితారెడ్డి ప్రత్యేక కృషితో అభివృద్దిని చేపట్టారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగలంటే సబితమ్మ గెలవాలని అన్నారు. ప్రచారంలో కార్యాలయ కార్యదర్శి బర్కం వెంకటేష్, నియోజకవర్గం నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి,యూత్ ఉపాధ్యక్షుడు గొర్రెంకల రామకృష్ణ,కె. ప్రశాంత్ చారీ, మన్నే సురేందర్, ఎడ్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 27 : ఆమనగల్లు మున్సిపాలిటీ 9వ వార్డులో పోస్ట్ ఆఫీస్ కాలనీ విద్యానగర్ కాలనీ లో కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలువుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, సయ్యద్ ఖలీల్.మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ సోనా జయరాం నాయక్, మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు . బాలస్వామిల. ఆధ్వర్యంలో ఓటర్లు ను.కలుస్తూ కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి జైపాల్ యాదవ్ ను గెలిపించి వార్డులను అభివృాఎద్ధి పరచుకోవాలన్నారు. మున్సిపాలిటీ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు . జహంగీర్, యనమల రమేష్, చక్రి నాయక్, గుత్తి శేఖర్, బి. బాలస్వామి, గోపాల్, జయన్న రావు, గౌసియా, పార్వతమ్మ, పద్మ, అంజలి, సబియా, అనిత, బక్కమ్మ, ఇందిరమ్మ, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కంపెనీల రాకతో మీ పిల్లల భవిష్యత్తు మారబోతుంది

▶▶ జల్ పల్లి లో 30పడకల ఆసుపత్రి మంజూరు ▶▶ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ 400కే ▶▶ శ్రీరామ కాలనీ ప్రజలకు డబల్ బెడ్రూమ్ ఇల్లు ▶▶ జల్ పల్లి అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం ▶▶ మరింత అభివృద్ధికి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి ▶▶ పాఠశాలల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ▶▶ ఎన్నికల ప్రచారంలో సబితా ఇంద్రారెడ్డి రోడ్ షో







జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్27):జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని,ఐటి కంపెనీల రాకతో జల్ పల్లి ప్రజల భవిష్యత్తు మారబోతుందని అన్నారు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జల్ పల్లి శ్రీరామ కాలనీలో జోరుగా సబితమ్మ ప్రచారం సాగింది. స్వచ్ఛందంగా తరలివచ్చి సబితమ్మకు మద్దతు తెలిపిన ప్రజలు. రోడ్ షోలో మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధితోనే సాధ్యమని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఈ ప్రాంతం పై ప్రత్యేక అభిమానం ఉందని ఈ ప్రాంత అభివృద్ధికి కోట్లాది నిధులు కేటాయించారన్నారు.మరింత అభివృద్ధికి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి మీ ఆడబిడ్డగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని,మతతత్వ పార్టీ బిజెపితో అభివృద్ధి సాధ్యం కాదన్నారు.అనునిత్యం మీ మద్యే ఉంటూ ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తున్నానని తెలిపారు.ఈ ప్రాంతంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు ఐటీ కంపెనీల రాకతో ఈ ప్రాంత రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయని 40 ఎకరాలు ఇప్పటికే కేటాయించమన్నారు. నియోజకవర్గంలో మొత్తం 15 వేల చెక్కులలో 4000షాదీ ముబారక్ చెక్కులు జల్ పల్లిలో అందించాం.ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాంతంలో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేశారన్నారు.పాఠశాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం అని తెలిపారు. పహాడీ షరీఫ్ దర్గాకు 14 కోట్లతో ర్యాంప్ రోడ్డుకు నిధులు మంజూరు చేసాం.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో హైదరాబాద్ లో శాంతిభద్రతలు ఎంతో మెరుగ్గా ఉన్నాయి.నీటి సమస్యతో పాటు దశాబ్దాల సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్, బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కెమూరి నిరంజన్,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్,దూడల శ్రీనివాస్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు కర్నేటి పద్మ, గుండు నర్సింగ్,కాలనీ మహిళలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సుపరిపాలకుడు

●బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

●50 వేల మెజార్టీతో ప్రకాష్ గౌడ్ గెలవబోతున్నాడు..



రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి.ఎల్. శ్రీనివాస్ రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు మరింత చేకూరేవిధంగా ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని, దాని వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.ఎల్. శ్రీనివాస్ అన్నారు.సోమవారం దుర్గానగర్ లోని కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాలుగోసారి భారీ మెజారిటీ గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. కార్యకర్తలందరూ మరో రెండు రోజులు కష్టపడి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి అన్నారు.అన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ ఉండే ప్రకాష్ గౌడ్ ను ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు.ప్రజలకు వెన్నుదన్నుగా ఉండే ప్రకాష్ గౌడ్ కు మరోసారి ఓటేస్తామని ప్రజలు ఓటేసెందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.తొమ్మిదిన్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధి చూసి ప్రజలందరూ సమాఎత్తమవుతున్నారన్నారు.కాటేదాన్ పారిశ్రామిక వాడ మినీ ఇండియా అని అందులోని ప్రజలందరూ కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారు. గత పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి కారణంగా రోడ్లు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజ్ సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని తెలిపారు.పవర్ ప్రాబ్లమ్స్ అన్నీ తొలగిపోయిందని 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.రాజేంద్రనగర్ లో ప్రకాష్ గౌడ్ ను గెలిపించుకునేందుకు ప్రజలందరూ డిసైడ్ అయ్యారని తెలిపారు.వారంటీ లేని ఆరు పథకాలతో ఒరిగేది జరిగేది ఏమీ లేదన్నారు.50 వేల మెజార్టీతో ప్రకాష్ గౌడ్ గెలుపొందడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్,మనోహర్ గౌడ్, అడియాల మహేష్ కుమార్ ,రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సునామీలో కారు,పువ్వు కొట్టుకుపోవడం ఖాయం సయ్యద్ ఉస్మాన్ ,సూర్ రెడ్డి సాయిరెడ్డి





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):కాంగ్రెస్ సునామీలో కారు,పువ్వు కొట్టుకుపోవడం ఖాయమని రంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఉస్మాన్ ,సూర్ రెడ్డి సాయిరెడ్డి లు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలార్ దేవులపల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలో గడపగడపకు వెళ్లి గ్యారెంటీ కార్డులు పంచుతూ ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు.కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను గెలిపించాలని ఓటర్లను అన్యర్ధినీచారు. అంతకుముందు గగన్ పహాడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీఆర్ఎస్,బీజేపీ పార్టీలపై విరుచుకపడ్డారు.ఈ సందర్భంగా సయ్యద్ ఉస్మాన్ ,సూర్ రెడ్డి సాయిరెడ్డి లు మాట్లాడుతూ...బీఆర్ఎస్,బీజేపీ ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభంజనాన్ని చూసి టిఆర్ఎస్ ప్రభుత్వం భయపడుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్‌కు జై కొడుతున్నారని వివరించారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామన్నారు.ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ.500 లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సర్వీసు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు వివరించారు.ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ యువతకు రూ.4వేల నిరుద్యోగ భృతి అందజేస్తున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.పదేళ్ల కాలంలో బీఆర్ఎస్,బీజేపీ ప్రభుత్వాలు ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు రాని స్థానిక ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం మరోసారి వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ కల్పనకే మొదటి ప్రాధాన్యం అన్నారు. రెండు పర్యాయాలు బిజెపి పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు ఒరుగబెట్టింది ఏమి లేదని ఆరోపించారు.గగన్ పహాడ్ బస్తీలో స్థానిక కార్పొరేటర్ అభివృద్ధి పట్టించుకోలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల్రా శ్రీనివాస్, లక్ష్మణ్, తలారి రత్నం, గంగయ్య,వెల్లూరి శ్రీశైలం ,పూల వెంకటేష్, జోగి శ్రీకాంత్ , జగన్, జోగు శివ ,సురేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా పోరాడి గెలుద్దాం

గగన్ పహాడ్ బస్తీలో బీజేపీ ఇంటింటికి ప్రచారంశీలం తిరుపతిరెడ్డి , జోగి రవి



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):బిజెపి గెలుపుతోనే రాజేంద్రనగర్ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులు జోగి రవి ఆధ్వర్యంలో గగన్ పహాడ్ పరిసర బస్తీలలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ..బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...యువ సాధికారతకు మోదీ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు.రాజేంద్రనగర్ ప్రజలు మార్పు కోరుకోకుంటున్నారని చెప్పారు.పది సంవత్సరాల భారాస పాలనలో అధికార పార్టీ నాయకులే బాగుపడ్డారని, ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు.మోదీ హయాంలోనే దేశంలో సామాజిక న్యాయం అమలవుతోందని తెలిపారు.బిజెపి పార్టీని గెలిపిస్తే అవినీతి రహిత పాలన అందిస్తుందని వివరించారు.బీసీ సీఎం ప్రకటనతో బలహీన వర్గాలు భాజపా వైపే చూస్తున్నాయన్నారు. తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భాజపా ఏం చెబుతుందో అదే చేస్తుందని,బీజేపీని గెలిపిస్తే అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు.మోదీ పాలనా దక్షతతో దేశం అభివృద్ధి చెందుతోందన్నారు. భాజపా అధికారంలోకి వస్తే పింఛన్లు పోతాయనడం అవివేకమన్నారు.ప్రజలు భాజపా వైపు చూస్తున్నారని వివరించారు. తోకల శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజేంద్రనగర్ ప్రజలు మరో పోరాటానికి సమాయత్తం కావాలని, టీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు ఓటేసి నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆగం కావొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి, తల్లూరుశ్రీనివాస్, తలారి చిన్న,నందు,నాగేష్,కృష్ణ,సూరెడ్డి సాయి కృష్ణారెడ్డి,రాఘవేందర్,చరణ్,వినయ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రాములు, నరేందర్, జె.వినయ్, కిరణ్, రాఘవేందర్, భరత్,ఆనంద్,గణేష్, నిఖిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# 18 రోజుల్లో 143 కేసుల నమోదు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఈనెల 9 నుంచి 26 వరకు అక్రమంగా తరలిస్తున్న మద్యం కల్లు, సారాయి, బెల్లం పానకాలపై దాడులు నిర్వహించి రూ.87,47,450 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యా నాద్ చౌహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈనెల 26 వరకు ఆమనగల్లు సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల్లో మొత్తం 143కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అమనగల్లు మండలంలో 27, మాడ్గుల 32, కడ్తాల్ 60, తలకొండపల్లి లో 24 కేసులు నమోదు చేసి 19మందిని బైండొవర్ చేసి మద్యాన్ని సిజ్ చేసినట్లు తెలిపారు. నాలుగు బైక్ లు ఒక కారు సిజ్ చేశామని,

మూడు రోజులు వైన్ షాపుల బంద్

ఈనెల 28 తో ఎన్నికల ప్రచారం ముగుస్తుండడంతో మంగళవారం సాయంత్రం 5గంటల నుండి 30 వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల వరకు మూడు రోజులపాటు మద్యం షాపులు మూసివేయబడతాయని ఈ సమయంలో ఎవరైనా మద్యాన్ని అక్రమంగా తరలించిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అక్రమంగా తరలించినట్లు గుర్తిస్తే 8712658742, 9000571671, 18004252523 నెంబర్లకు సమాచారం అందజేయాలని ఆయన తెలిపారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే... ప్రజా సేవకుడిగా పని చేస్తా

▶▶ బంగారు తెలంగాణ కావాలంటే... కెసిఆర్ కే పట్టంకట్టండి ▶▶ ప్రజల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట ▶▶ ప్రజలారా.. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మొద్దు ▶▶ కుత్బుల్లాపూర్. తిమ్మాయిగూడ. గౌరెల్లి బాచారం రోడ్ షోలో ▶▶ మంచి రెడ్డి కిషన్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 27) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ప్రజలందరూ ఆశీర్వదిస్తే ప్రజా సేవకుడిగా నాలుగవసారి పనిచేస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో కుత్బుల్లాపూర్. తిమ్మాయిగూడ. గౌరెల్లి. బాచారం గ్రామాలలో రోడ్ షో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి తోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. వ్యాపారుల మీద వసూలు చేస్తారని ఆరోపించారు. 15 పర్యాయలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన. ఏ ఒక్క వ్యాపారస్తు దగ్గరికి వెళ్లలేదన్నారు. రైతులను. ఇబ్బంది పెట్టలేదన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పైన. నియోజకవర్గ అభివృద్ధి పైన సేవ చేశానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని చెప్పారు. ఎన్నికలు రాంగనే ఓట్ల కోసం వచ్చే నాయకులు కావాలా. నిరంతరం ప్రజాసేవకే అంకితమైన నాయకులు కావాలా ప్రజలే నిర్ణయ నేతలు కావాలని పిలువునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే రోజుకు పంచాయతీ. రోజుకో భూ కబ్జా. రోజు వ్యాపారస్తులపైన వసూలు చేసే కార్యక్రమాలు నిర్వహిస్తారని వారిపై ఎద్దేవ చేశారు. నియోజకవర్గం పైన అవగాహన లేని అభ్యర్థులకు ఓటేస్తే. మూడు పర్యాయాలుగా చేసిన అభివృద్ధి అంతా బూడిదల పోసిన పన్నీరే అవుతుందని ఆయన ప్రసంగించారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుపైన ఓటీసీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరికి కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పెద్ద పీట వేసింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు గ్యారెంటీ లేదన్నారు. రైతులకు రైతుబంధు బ్యాంకులో వేద్దామనుకున్న సమయంలో. కాంగ్రెస్



పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు వ్యతిరేకంగా రైతు బంధు అకౌంట్ లో వేయవద్దంటూ ఈసీకి లేఖ రాయడం ఆయన తప్పు పట్టారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు వ్యతిరేకంగా అవలంబిస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా రైతులకు కేసీఆర్ ప్రభుత్వం న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెడికల్, ఫీజీ కళాశాలలు తీసుకొస్తా

– ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్

– ఆడిపాడిన కళాకారులు.. ఆకట్టుకున్న ధూం..ధాం..



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : షాద్‌నగర్‌కు మెడికల్, ఫీజీ కళాశాలలు అవసరమని, తాను గెలిచాక ఖచ్చితంగా ఆ రెండింటిని తీసుకొస్తానని బీఆర్ఎస్ షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా మెడికల్, ఫీజీ కళాశాలల గురించి సీఎం కేసీఆర్‌తో ప్రస్తావించిన ఎమ్మెల్యే సీఎం హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాద్‌నగర్‌లో కూరగాయల నిల్వకోసం కోల్డ్ స్టోరేజ్ నిర్మించేందుకు కృషి చేస్తానని, కూరగాయలు అధికంగా పండిన సమయంలో నిల్వ చేసేందుకు అన్ని వసతులతో కూడిన ఒక కోల్డ్ స్టోరేజ్ అవసరమన్నారు. పదేళ్ల క్రితం 58ఏళ్ల కాంగ్రెస్ పాలనను పదేళ్ల కేసీఆర్ పాలనను బేరీజు వేసుకొని ప్రగతిని చూసి ఓటు వేయాలన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా కళాకారులు తమ ఆటపాటలతో ఆకట్టుకున్నారు. కళాకారులను కార్యక్రమ నిర్వహకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

# టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తాయి..సదాల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తాయని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సదాల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శివరాంపల్లి, ఆదర్శ కాలనీలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సదాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలు భారాస పార్టీని మరోసారి ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు.మళ్లీ ఎమ్మెల్యేగా ప్రకాష్ గౌడ్ ను గెలిపించేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారు.కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మడం లేదని, మతతత్వ పార్టీ బీజేపీతో అభివృద్ధి సాధ్యం కాదన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపేట వేసిందన్నారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తూ తిరుగులేని నాయకుడిగా ఎదిగారన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.మైలార్ దేవుపల్లి డివిజన్ లో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఎక్కడా లేనివిధంగా అత్యధిక నిధులు తీసుకువచ్చి రాజేంద్రనగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు దక్కుతుందన్నారు.బస్తీలలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ దీపాలు, యువజన సంఘాల ప్రోత్సాహకాలు, మరోవైపు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, డబల్ బెడ్ రూమ్ లు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, స్వప్న, వేణు,శేఖర్ రెడ్డి,లక్ష్మి,రజిత తదితరు పాల్గొన్నారు.

# భాజపా,కాంగ్రెస్ లను తరిమికొట్టాలి

డకౌట్ అయ్యే భాజపాకు ఓట్లు వేస్తే ప్రయోజనం లేదు..

మీ చేతుల్లోనే తీర్పుబీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):కాంగ్రెస్‌కు ఓట్లేస్తే కారుచీకట్లే..కరెంట్ కావాలన్నా... రైతుబంధు ఇవ్వాలన్నా..సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా..కారు గుర్తుకే ఓట్లేయాలని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్, మాణిక్యమ్మ కాలనీలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...ప్రజలు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు వేసి మోసపోవద్దు, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్‌కు ఓటేసి నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆగం కావొద్దన్నారు.పేదల శ్రేయస్సుకు అలుపెరుగని పోరాటంప్రజల ఆశయాలు..ఆకాంక్షలు నెరవేర్చేది భారాస ప్రభుత్వం అన్నారు.తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు తట్టుకోలేపోతున్నాయని, పేదలు, రైతుల శ్రేయస్సు కొరకు సీఎం కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యమని, భారాసతోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యమన్నారు.వచ్చే ఐదేళ్లలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పిస్తానన్నారు.ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేది భారాస పార్టీ అని, నాలుగోసారి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గెలిపిస్తే ప్రకటించిన హామీలన్నీ నెరవేరుతాయన్నారు.కాంగ్రెస్ పార్టీ వస్తే దొంగల రాజ్యం వస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు.డకౌట్ అయ్యే భాజపాకు ఓట్లు వేస్తే ప్రయోజనం ఉండదన్నారు.భాజపా, కాంగ్రెస్‌కు ఓట్లు వేసి ఆగం కావొద్దన్నారు. ఆ పార్టీలు ఒక రోజు ఇచ్చే మద్యం సీసాలు, డబ్బులకు ఆశ పడితే ఐదేళ్లు గోస పడాల్సి వస్తుందన్నారు.ప్రస్తుత్తం రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, నవీన్ కుమార్,వీర్లపల్లి మహేష్,సుబ్బారావు ఉమారెడ్డి,స్వామి ,యాదమ్మ యాదవ్, రజియా రమేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే బిసి ల రాజ్యాధికారం సాధ్యం

జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్



ఆమనగల్లు, నవంబరు మేజర్ న్యూస్ 27 : తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే బీసీల కు సముచిత గౌరవం సమన్యాయం లభిస్తుందని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. పెద్దయ్య యాదవ్, రాష్ట్ర బీసీ సంఘం సీనియర్ నాయకుడు కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి గంగాధర్ అన్నారు. సోమవారం ఆమనగల్లు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిషాలు భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. 75 ఏళ్ల భారత స్వాతంత్ర దేశంలో ఇప్పటివరకు బీసీ ముఖ్యమంత్రి కాలేదని బిజెపి బీసీలకు సముచిత స్థానం కల్పించి అత్యధికంగా బీసీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఉద్యమాల ముద్దుబిడ్డగా బీసీల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన ఆచారి కి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సంఘాలన్నీ మద్దతు తెలుపుతున్నాయని వారన్నారు. ఇప్పటివరకు కల్వకుర్తి నియోజకవర్గం మూడుసార్లు ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ కు అవకాశం ఇచ్చామని ఈసారి ఆచారిని గెలిపించుకుంటామన్నారు. ఆచారిని చట్టసభల్లోకి పంపిస్తే బీసీల సమస్యలపై హక్కులపై పోరాటం చేసి సాధించుకుంటామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఆర్డీవో కార్యాలయం కోసం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు ఎం. లక్ష్మయ్య గౌడ్, చారగొండ మండల అధ్యక్షుడు సి. అంజయ్య గౌడ్, అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు కౌల జగన్నాథం, గౌరవ అధ్యక్షుడు చెన్నయ్య చారి, సోమాచారి, మునుగంటి బ్రహ్మచారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జనరల్ కార్యదర్శి అనంతోజు బ్రహ్మచారి, కోశాధికారి ఎర్రోజు రవి, మాజీ ఎంపిటిసి తల్లోజు వెంకటయ్య, పద్మశాలి సంఘం నాయకుడు లింగం, ముక్తాల వెంకటయ్య, పలువురు బీసీ సంఘం నాయకులు నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీల బాండ్ పేపర్ పై తన ప్రమాణ పత్రాన్ని చదివిన కే ఎల్ ఆర్

బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 27); రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టో 6 గ్యారంటీలను పవిత్ర కార్తీక మాసం కార్తీక పౌర్ణమి స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి బాండ్ పేపర్ పై తన ప్రమాణ పత్రాన్ని మీడియా సమక్షంలో చదివి వినిపించారు. లక్ష్మారెడ్డి అనే ప్రమాణ పూర్వకంగా శివగంగా శివయ్య సాక్షిగా మహేశ్వరం ప్రజలకు హామీ ఇస్తున్నాను తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నమ్ముతున్నారని ఈసారి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ప్రతి ఊర్లలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి అవినీతి తావు లేకుండా కాంగ్రెస్ అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీ లను ప్రమాణ పూర్వకంగా శివగంగ మహాదేవుని సాక్షిగా ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి, మండల గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సప్పగూడలో వీర్లపల్లికి మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం

★ప్రజాఆశీర్వాద సభలో కాంగ్రెస్ 6 గ్యారెంటీలు వివరించిన వీర్లపల్లి శంకర్ ★నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా చేతిగుర్తుకు ఓటువేయాలని పిలుపు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ కావలి కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రనిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరైన షాద్‌నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు ప్రజలంతా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణలో నియంత పాలకులను గద్దె దింపడానికి ప్రజలంతా చేతి గుర్తుకు ఓటువేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే 6 గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మాజీ ఎంపిపి ఎం. శివశంకర్‌గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు ,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్‌గౌడ్, నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్ ముదిరాజ్, నాయకులు నీరటి చందన్, కాట్న సురేందర్, గుండాల నరేందర్, నీరజ అశోక్ కావలి వెంకటేష్, కావలి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంత్రి సబితాఇంద్రా రెడ్డికి మద్దతు

★ బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్(బాలాపూర్ 27); బాలాపూర్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదివారం రాత్రి పెద్ద సంఖ్యలో తన అనుచరులతో కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించన కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్. అనంతరం రోడ్డు షోలో పాల్గొని ఆయన మాట్లాడారు... నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సబిత ఇంద్రారెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి అలుపెరగకుండా పనిచేసే సబిత రెడ్డి గుర్తు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అనుచరులకు పిలుపునిచ్చారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... విశ్వాసంగా ఇబ్రహీం శేఖర్ తన అనుచరులు పూర్తి మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నేను చేసిన ప్రజాసేవ ప్రతి ఒక్కరు ఇలాగే ఉంటే ఎంతో బాగుంటుందని కోరారు. పదో డివిజన్ కార్పొరేటర్ బోద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్ అదేవిధంగా కాలనీ అధ్యక్షులు తో పాటు పలువురు నేతలు టేకుల భాస్కర్ రెడ్డి పూర్తి మద్దతు ఇవ్వడం కృతజ్ఞతలు తెలియజేశారు. 30న మూడో నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ తో గెలిపించగలరని ప్రతి ఒక్కరి కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం గూడ కాలనీవాసులు, నాదర్గుల్ గ్రామస్తులు, బాలాపూర్ నాయకులు కార్యకర్తలు వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిమ్మిని గిరీష్, కొప్పుల రాజు, సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### 28వ,37వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారండిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 27); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ 28వ, 37వ డివిజన్లో డిసిసి అధ్యక్షులు చల్లా అనుచరులతో కాంగ్రెస్ పార్టీ ప్రచారం. మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి నాయకత్వాన్ని బలోపేతానికి మునిసిపల్ కార్పొరేషన్ లో 28, 37 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి పద్మశ్రీ, మహేశ్వర ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సతీమణి విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, ఎడ్ల మల్లేష్,ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మన్నగూడలో మంచిరెడ్డి గెలువు కోసం ఇంటింటి ఎన్నికల ప్రచారం

▶▶బైకులతో భారీ ర్యాలీ ▶▶కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

▶▶బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్



యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 27)ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలువు ఖాయమని బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ధర్మన్న గూడలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అభ్యర్థి గెలువు కోసం పార్టీ కార్యకర్తలతో భారీ బైకు ర్యాలీని నిర్వహించారు. నియోజకవర్గం అభివృఎద్ధి కోసం నిరంతరం పనిచేసే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రభావితం చేశారు. అభివృఎద్ధికి మారుపేరు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. రైతులకు రైతుబంధు. రైతు బీమా. నిరుపేద ఆడబిడ్డల కు కళ్యాణ్ లక్ష్మి. సీఎం రిలీఫ్ ఫండ్. కెసిఆర్ కిట్టు. దళిత బంధు. బీసీ బందు ఇలా ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి పొందారు. అటువంటి నాయకునికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాలుగవసారి ప్రజలందరూ అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పెరుమండ్ల దనేష్ . జర్పుల బాలరాజ్. వార్డు మెంబర్ గౌరమ్మ. సీనియర్ నాయకులు సుధాకర్ .హనుమంతు .సిమ్మయ్య శ్రీను .రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికిన మహేశ్వరం గ్రామస్తులు

★కె సి ఆర్ ఇచ్చిన మాట తప్పాడు...కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండ దండ

★మహేశ్వర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 27);

మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం చేయడానికి వెళ్ళిన సమయంలో గ్రామస్తులు ఆకుకూర పూల మాలలతో ఘనస్వాగతం పలికారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మహేశ్వరం గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మారంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో గెలిచి అమ్ముడు పోయి మంత్రి అయిన సబితా ఏం చేసింది అని ప్రశ్నించారు. రైతుబంధు వచ్చిందా..? బంగారు తెలంగాణ అయ్యిందా.... అంటే రాలేదంటూ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సమాధానం ఇచ్చారు. కెసిఆర్ ఇచ్చిన మాట తప్పదని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలి అంటే మీకు గతంలో ఇచ్చిన భూము లనే కేసీఆర్ లాక్కోవడానికి చూస్తున్నారు. అలా కాకూడదు అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి ఆ భూములను మీ సొంతం చేస్తూ పక్కా రిజిస్ట్రేషన్ చేయిస్తాము అని తెలిపారు. అక్కలకు, చెల్లెళ్లకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండ దండలు ఉంటుందని అన్నారు. లక్ష్మారెడ్డి ప్రజల హృదయాలను గెలుచు కుంటున్నారని పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజల తరఫున తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు నేతలు, కులు గ్రామస్తులు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నోటుకు ఓటు అమ్ముకోవద్దు

నాలుగు మండలాల ఆమనగల్లు అభివృద్ధి సాధన సమితి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 27 : కల్వకుర్తి నియోజకవర్గన్ని అభివృఎద్ధి చేసే వారికి ఓటర్లు పట్టం కట్టాలని నోటుకు ఓటు అమ్ముకోవద్దని అమనగల్లు పట్టణానికి చెందిన యువకులు నాలుగు మండలాల కూడలి ఆమనగల్లు అభివృఎద్ధి సాధన సమితిని ఏర్పాటు చేసి ఓటర్లను చైతన్యం చేస్తున్నారు. హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న ఆమనగల్లు మండలం అభివృఎద్ధికి నోచుకోవడం లేదన్నారు. చిరు వ్యాపారుల దుకాణ సముదాయ నిర్మాణం చేపట్టాలి ఆమనగల్లుకు మెడికల్ కాలేజ్, హోమియో కాలేజ్, దంత కళాశాల నర్సింగ్ కాలేజ్ మంజూరు చేయాలి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టాలి హైదరాబాదు – శ్రీశైలం రైల్వే లైన్ సర్వే నిర్వహించి నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి మెట్రో నిర్మాణం ఆమనగల్లు వరకు విస్తరించాలి.. ఆమనగల్లు పాత సమితిలో ఆర్డీవో, సబ్ రిజిస్టర్, ఆర్టిఏ, ఎస్ టి ఓ కార్యాలయాలను వెంటనే నెలకొల్పాలని సభ్యులు కండె వెంకట్, జంతుక శంకర్, ఎండి రహీం, రాజేష్ గౌడ్, సాయికిరణ్, హైమద్ కలిసి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ప్రధాన పార్టీల అభ్యర్థులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాలుగు మండలాల ప్రజలకు విస్తృఎతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలిచే అభ్యర్థులు ప్రధానంగా 15 డిమాండ్లను నెరవేర్చాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

కేసీఆర్ కల్లబొల్లి మాటలు నమ్మేవారు లేరు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం తప్పదుసానం శ్రీనివాస్ గౌడ్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సానం శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ కు మద్దతుగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.హస్తం పేద ప్రజల నేస్తం అనే విధంగా కాంగ్రెస్ హయాంలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను పెట్టి సంక్షేమ పథకాలు అందించిందన్నారు.గడిచిన పదేళ్లలో కొత్త రేషన్? కార్డులు, దళిత బంధు, మైనార్టీ బంధు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కేసీఆర్?కే దక్కిందన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా, నోటిఫికేషన్ ఇవ్వకుండా పేపర్ లీకేజీ తో, ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల ప్రజల సొమ్ము కేసీఆర్ దోచుకున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు ఈనెల 30న జరిగే ఎన్నికలలో చేయి గుర్తు పై ఓటు వేయాలని కోరారు.బీఆర్ఎస్ కు ఓటేసి నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆగం కావొద్దని శ్రీనివాస్ గౌడ్ సుచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఖాదర్, కరుణాకర్, ఓం ప్రకాష్, నిహాల్ మహేష్ గౌడ్, సందీప్ గౌడ్, సౌడయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగిల్ విండో చైర్మన్ పెంటారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 27); బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలాపూర్ బండ్లగూడ సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధుల తోపాటు మేయర్ చిగిరిత పారిజాత నరసింహారెడ్డి తో ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు నేనావత్ బాలునాయక్, మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ బాలింగని జంగయ్య, పన్నాల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.